## నాగల్‌గిద్ద ప్రభుత్వ ఆసుపత్రిని సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



ఆరోగ్యకేంద్రాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ ఉమా హారతి

**నాగల్‌గిద్ద, జూన్ 3, ప్రభాతవార్త:** ప్రతి అధికారి విధులను అంకితభావంతో నిర్వహించాలని సబ్‌కలెక్టర్ ఉమాహారతి సూచించారు. బుధవారం 30 పడకల ఆసుపత్రిని సబ్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్యసిబ్బందికి పలు సూచనలుచేశారు. ఆసుపత్రిలోని రికార్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు. రోగులకు అందిస్తున్న వైద్యంపై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సబ్ కలెక్టర్ వెంట ఆసుపత్రి వైద్యులు డాక్టర్ వినోద్‌కుమార్, సూపర్‌వైజర్ గురుస్వామి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త


## పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం

**గజ్వేల్ టౌన్, జూన్ 3 (ప్రభాతవార్త):** అటవీ శాఖ గజ్వేల్ రేంజ్ ఆధ్వర్యంలో బుధవారం కల్పక వనం అర్బన్ పార్కులో నడక, అటవీ కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వినాయక్ మాట్లాడుతూ ప్రజాపాలనలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 6వ తేదీ వరకు పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. బుధవారం వాసవి క్లబ్ మరియు అటవీ శాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడంతో పాటు ప్లాస్టిక్ నివారణ, ఇంటింటా మొక్కలు నాటడం గురించి, పర్యావరణ పరిరక్షణ, అటవీ జంతువులను కాపాడుట తదితర వాటిపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. అనంతరం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పవన్‌కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాచారం దేవాలయ డైరెక్టర్, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ జగ్గయ్యగారి శేఖర్, అటవీ శాఖ అధికారులు డిఆర్‌ఓ రాజమణి, ఫారెస్ట్ శిక్షణ అధికారులు శావంత్ హరిప్రసాద్, బీట్ అధికారులు కిషోర్, రాజు, స్వామి, ఐలయ్య, ప్రసాద్, వాసవి క్లబ్ సభ్యులు కాశీనాథ్, కైలాస ప్రశాంత్, ఉమేష్, నితీష్, రాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



సిఎంసి కమిషనర్ సృజనకు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే

## డివిజన్ల అభివృద్ధికి నిధులు కేటాయించండి

### సిఎంసి కమిషనర్ సృజనను కోరిన ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్‌చెరు, జూన్ 3, ప్రభాతవార్త :** అమీన్‌పూర్ సర్కిల్, పటాన్‌చెరు సర్కిల్ పరిధిలోని తొమ్మిది డివిజన్ల సమగ్ర అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయడంతోపాటు తెల్లాపూర్, అమీన్‌పూర్, బొల్లారం మున్సిపాలిటీలు జీహెచ్ఎంసీలో విలీనమయ్యే సమయంలోగల 250 కోట్ల రూపాయల మిగులు నిధులను డివిజన్ల అభివృద్ధికి మంజూరు చేయాలని సైబరాబాద్ మునిసిపల్‌కార్పొరేషన్ కమిషనర్ సృజనను ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కోరారు. బుధవారం గచ్చిబౌలిలోని సిఎంసి ప్రధాన కార్యాలయంలో కమిషనర్ సృజనతో ఎమ్మెల్యే జీఎంఆర్ సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. ప్రధానంగా మినీ స్టేడియంలు, చెరువులు, స్మశాన వాటికలు, మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయించాలని కోరారు. రెండు సర్కిల్ పరిధిలో శరవేగంగా నూతన కాలనీలు ఏర్పాటవుతున్నాయని ఇందుకు అనుగుణంగా సీసీరోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్‌దీపాల ఏర్పాటు ప్రధాన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కమిషనర్ సృజన త్వరలో నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ తో ఎమ్మెల్యే జీఎంఆర్ సమావేశమై పలు అంశాలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కాంట్రాక్టర్లు, ఇంజనీరింగ్ శాఖల అధికారుల మధ్య సమన్వయ లోపంతో, దీనివల్ల అభివృద్ధి పనులు నెమ్మదిగా సాగుతున్నాయని తెలిపారు. నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ పరిష్కరించాలని సూచించారు. అమీన్‌పూర్ డివిజన్ పరిధిలో వరద నీటి సమస్య పరిష్కారానికి ఇటీవల క్షేత్రస్థాయిలో పర్యటించడం జరిగిందని, కాలువ నిర్మాణానికి 10 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయబోతున్నట్లు జోనల్ కమిషనర్ అమిత్, ఎమ్మెల్యే జీఎంఆర్ కు తెలిపారు. తెల్లాపూర్ డివిజన్ పరిధిలో గల రేడియల్ రోడ్డు లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు ఉల్లిత్ విల్లాస్ సమీపంలో వరద నీటి సమస్య పరిష్కారం కోసం ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. మినీ స్టేడియాల అభివృద్ధికి వెంటనే నిధులు కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ శంకరయ్య, అమీన్ పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, ఈఈ సురేష్, డిఈ కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన




ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధంపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్న మున్సిపల్, అటవీ శాఖ అధికారులు

**జహీరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అన్నివార్డుల్లో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించేందుకు మున్సిపల్ యంత్రాంగం చర్యలు చేపట్టింది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని మానుకోవాలని మున్సిపల్ చైర్మన్ యూనుస్ పిలుపునిచ్చారు. బుధవారం మున్సిపల్ అటవీశాఖ ఇతర ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో బస్టాండ్ తదితర బహిరంగ ప్రదేశాల్లో ప్లాస్టిక్ నిషేధంపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్‌తో పాటు మున్సిపల్ కమిషనర్ జి.ప్రభాకర్, అటవీ శాఖ అధికారులు, స్థానిక సీఐ, ఎస్ఐ స్థాయి పోలీస్ అధికారులు, కౌన్సిలర్ సోని ఇర్మియా, మెప్మా సిబ్బంది, ఎస్‌హెచ్‌జి మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలు స్వచ్ఛందంగా ప్లాస్టిక్‌ను విడనాడి, పర్యావరణానికి హాని చేయని ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించాలని కోరారు. ప్లాస్టిక్ రహిత జహీరాబాద్‌గా మార్చడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**గుమ్మడిదల జూన్ 3 ప్రభాతవార్త :** నేడు(గురువారం) 132/33 సబ్ స్టేషన్లలో మరమ్మతుల కారణంగా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు గుమ్మడిదల, జిన్నారం, బొంతపల్లి, దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీ, సోలార్ పరిశ్రమ, గడ్డపోతారం 1, 2 సబ్ స్టేషన్లకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏడిఈ దుర్గప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిన్నారం మండలంలో ఆయా సబ్ స్టేషన్ల పరిధిలో ఆయాగ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందని చెప్పారు ఆయనతో పాటు బొంతపల్లి ఏఈ రవీందర్ జిన్నారం ఏఈ తుకారాం ఉన్నారు.

## కొల్చారం పోలీస్ స్టేషన్‌ను ఎస్పి ఆకస్మిక తనిఖీ

**కొల్చారం, జూన్ 3 ప్రభాతవార్త :** కొల్చారం పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, ఐపీఎస్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, సిబ్బంది విధుల నిర్వహణ, స్టేషన్ నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు ప్రతి పోలీసు అధికారి బాధ్యతతో వ్యవహరించాలని సూచించిన ఎస్పీ, స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ, బీట్ వ్యవస్థ అమలు, నేరాల నివారణ చర్యలపై సమీక్ష నిర్వహించారు.అదేవిధంగా ప్రతిరోజూ వాహన తనిఖీలు చేపట్టి సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలను స్వాధీనం చేసుకుని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ తనిఖీలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ సందీప్ రెడ్డి, ఎస్ఐ మోహినొద్దీన్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




పోలీస్ స్టేషన్‌లో సిబ్బందిని వివరాలు అడిగి తెలుసు కుంటున్న ఎస్పీ

# పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

### మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ

**సంగారెడ్డి బ్యూరో, జూన్ 3, ప్రభాతవార్త:** తెరానిమ్ బయోలాజిక్స్ యూనిట్ ప్రారంభం ద్వారా తెలంగాణ బయోఫార్మా రంగంలో మరో ముందడుగు పడిందని, రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి ఇది నూతన ఊతాన్ని అందిస్తుందని మంత్రులు శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం బోరపట్ల శివారులో అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన తెరానిమ్ బయోలాజిక్స్(TheraNym Biologics) తయారీ యూనిట్‌ను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తెలంగాణలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం, పారదర్శక విధానాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు అందుబాటులో ఉండటంతో ప్రపంచస్థాయి సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని తెలిపారు. బయోటెక్నాలజీ, ఔషధ రంగాల్లో తెలంగాణ ఇప్పటికే దేశంలో అగ్రగామిగా నిలిచిందని,ఔషధ రంగంలో ఆధునిక సాంకేతికతతోకూడిన తెరానిమ్ బయోలాజిక్స్ వంటి సంస్థల రాకతో రాష్ట్రం అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు పొందుతుందని పేర్కొన్నారు. ఈ సంస్థ ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతోపాటు ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తుందని అన్నారు.



పరిశ్రమ యూనిట్‌ని ప్రారంభిస్తున్న మంత్రులు శ్రీధర్ బాబు దామోదర్ రాజనర్సింహ ఇతర అధికారులు

మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ అత్యాధునిక బయోలాజికల్ ఔషధాల తయారీలో ఈ యూనిట్ కీలకపాత్ర పోషించనుందని చెప్పారు. వైద్యరంగంలో నూతన ఆవిష్కరణలు, పరిశోధనలకు ఇలాంటి సంస్థలు బలాన్ని చేకూరుస్తాయని పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా ఔషధ, బయో టెక్నాలజీ రంగాలకు ప్రధాన కేంద్రంగా ఎదుగుతోందని, పరిశ్రమల విస్తరణతోపాటు స్థానిక ప్రజల జీవనోపాధి అవకాశాలు గణనీయంగా మెరుగుపడతాయని తెలిపారు. పరిశ్రమలు అభివృద్ధి చెందడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యతలను కూడా సమర్థవంతంగా నిర్వహించాలని సంస్థలకు సూచించారు.ఈ కార్యక్రమంలో టి జి ఐ ఐ సి చైర్‌పర్సన్ నిర్మలాజయప్రకాశ్‌రెడ్డి, సంస్థ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అడిషనల్ కలెక్టర్ పాండు, అధికారులు, పాల్గొన్నారు.




దాడి చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసిన పోలీసులు

## విధుల్లో ఉన్న పోలీసులపై దాడి చేసిన వ్యక్తి అరెస్ట్

**మొగుడంపల్లి, జూన్ 3 (ప్రభాతవార్త):** విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందిపై దాడి చేసి, ప్రభుత్వ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిని చిరాగ్‌పల్లి పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఎస్సై కె.రాజేందర్‌రెడ్డి తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం... గత నెల 31వ తేదీన సాయంత్రం 5 గంటల సమయంలో చిరాగ్‌పల్లి పోలీస్‌స్టేషన్‌కు చెందిన కానిస్టేబుళ్లు చాకలి తుకారం, మన్నె గణేష్ ప్రభుత్వ మోటార్ సైకిల్‌పై అధికారిక విధుల్లో భాగంగా వాహనాల తనిఖీకి వెళ్తుండగా ధనసిరి గ్రామంలోని బసవేశ్వర చౌక్ వద్ద ఆర్య రమేష్ అనే వ్యక్తి వారిని అడ్డగించాడు. అనంతరం అసభ్య పదజాలంతో దూషిస్తూ విధుల నిర్వహణకు ఆటంకం కలిగించాడని తెలిపారు. ఇదేకాకుండా ప్రభుత్వ మోటార్‌సైకిల్ తాళం చెవిని లాగివేసి, కానిస్టేబుల్ గణేష్‌ను తోసివేయడంతో అతడు కిందపడిపోయి ఎడమచేతికి గాయమైనట్లు పేర్కొన్నారు. కానిస్టేబుల్ తుకారం ఫిర్యాదు మేరకు చిరాగ్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.దర్యాప్తులో భాగంగా నిందితుడిని అరెస్ట్ చేసి గౌరవ న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా కోర్టు రిమాండ్ విధించినట్లు ఎస్సై తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగులు తమ విధులు నిర్వర్తించే సమయంలో అడ్డంకులు కల్పించడం,దుర్భాషలాడడం,బెదిరించడం లేదా దాడులకు పాల్పడడం చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని హెచ్చరించారు. విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బందిని అడ్డుకునే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొ న్నారు. ప్రజలు చట్టాన్ని గౌరవించి పోలీసుశాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



నియామకం పత్రాన్ని అందుకుంటున్న మెరుగు రాజు

## టిపిసిసి ఎస్సీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మెరుగు రాజు

**సిద్దిపేట రూరల్, జూన్ 3, ప్రభాతవార్త :** సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని 1వ వార్డుకు చెందిన మెరుగు రాజును టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు. టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్, టిపిసిసి ఎస్సీ సెల్ చైర్మన్, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నుంచి మెరుగు రాజు నియామకం పత్రాన్ని అందుకున్నారు. తనపై నమ్మకం ఉంచి పదవి అప్పగించిన టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, టిపిసిసి ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణకు, సహకరించిన చొప్పదండి ఎమ్మెల్యే కరీంనగర్ డీసీసీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం, మంత్రులు పొన్నం ప్రభాకర్‌గౌడ్, గడ్డం వివేక్, నియోజకవర్గ ఇన్‌చార్జి హరికృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ఎస్సీ సెల్ విభాగాన్ని మరింత బలోపేతం చేయడమే తన కర్తవ్యమన్నారు.

## సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

**నర్సాపూర్, జూన్ 3, ప్రభాతవార్త :** పట్టణ సమీపంలోని గిరిజన గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో సిఈసి, ఒకేషనల్ గ్రూపులలో చేరేందుకు పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ బలరాం తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన విద్యార్థులు వారి ఒరిజినల్ సర్టిఫికెట్స్ టీసీ, బోనఫైడ్, కులం, ఆదాయం ఎస్ ఎస్ సి మెమో ,నాలుగు ఫోటోలతో కళాశాలలో జూన్ 4వ తేదీ నుంచి సంప్రదించాలని ఆయన కోరారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగపరచుకోవాలని అన్నారు.

# మహిళా సంఘాల ఆర్థిక అభ్యున్నతికి పెద్దపీట

### పెట్రోల్ బంక్, రైస్‌మిల్ ఏర్పాటుకు త్వరలో భూమి కేటాయింపులు.. మహిళా సమాఖ్య భవన నిర్మాణాలకు నిధులు

### డిఆర్‌డిఎ, మెప్మ, రెవెన్యూ, ఎక్సైజ్, హెచ్ఎండిఏ శాఖల అధికారులతో ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్‌చెరు, జూన్ 3, ప్రభాతవార్త :** సమాజంలో మహిళల ఆర్థిక స్వావలంబన, సామాజిక అభివృద్ధి, కుటుంబ సంక్షేమంలో మహిళా సంఘాలు (స్వయం సహాయక సంఘాలు) కీలక పాత్ర పోషిస్తున్నాయని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు.బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డిఆర్డిఏ, మెప్మ, యుడిసి, రెవెన్యూ, ఎక్సైజ్, హెచ్ఎండిఏ, శాఖల అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గ పరిధిలోని గ్రామాలు,మున్సిపాలిటీలు, డివిజన్ల ఏర్పాటుతో మహిళా సంఘాల సమాఖ్యలు డిఆర్డిఏ పరిధితో పాటు మెప్మా, యూడీసీల పరిధిలోకి వెళ్లడం జరిగిందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా ప్రతి మహిళా సంఘానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సకాలంలో రుణాలు మంజూరు చేయాలని డిఆర్డిఏ పిడి జ్యోతికి సూచించారు. మహిళా సంఘాల ఆర్థిక అభ్యున్నతి కోసం కొల్లూరులో పెట్రోల్ బంక్, గుమ్మడిదల మండలం కొత్తపల్లిలో రైస్‌మిల్ ఏర్పాటుకు పరిపాలన అనుమతులు మంజూరయ్యాయని, త్వరలో వీటి ఏర్పాటుకు భూ కేటాయింపులు చేయనున్నట్లు తెలిపారు. మహిళా సంఘాల అభ్యున్నతి కోసం చేపట్టే కార్యక్రమాలను స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారానే చేపట్టాలని సూచించారు. గుమ్మడిదలలో మండల స్థాయి మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి సిఎస్ఆర్ నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. డ్రగ్స్ నివారణకు సమగ్ర ప్రణాళిక సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు పోలీసు, ఎక్సైజ్ శాఖల అధికారులు సమన్వయంతో సమగ్ర ప్రణాళికను రూపొందించుకోవాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు సూచించారు.ప్రధానంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లతోపాటు శివారు కాలనీలు, పారిశ్రామిక వాడలలో వీటి వినియోగం ఎక్కువగా సాగుతుందని తనకు ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. నిరంతరం నిఘా పెడుతూ డ్రగ్స్ వినియోగం, విక్రయాలను కట్టడి చేయడంతో పాటు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు.



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు, తిమ్మక్క చెరువు, దోషం చెరువుల సుందరీకరణ పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే జీఎంఆర్ సూచించారు. మూడు చెరువుల అభివృద్ధికి నిధులు మంజూరైన, పనులు నత్తనడకన కొనసాగడంపై అసహనం వ్యక్తం చేశారు. సంబంధిత ఏజెన్సీలతో సమన్వయం చేసుకుంటూ నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని జిహెచ్ఎంసి చెరువుల విభాగం డిఈ అనిల్‌ను ఆదేశించారు. స్లాటర్ హౌస్, కుల సంఘాలకు వెంటనే స్థలాలు కేటాయించండి. పటాన్‌చెరు డివిజన్ పరిధిలో స్లాటర్‌హౌస్(పశువధశాల) ఏర్పాటుకు ప్రభుత్వం పరిపాలన అనుమతులు మంజూరు చేసిందని, సంబంధిత రెవెన్యూ శాఖ అధికారులు వెంటనే భూమిని కేటాయించాలని తహసీల్దార్ హరిబాబుకు ఎమ్మెల్యే జీఎంఆర్ సూచించారు. వీటితోపాటు కుల సంఘాలు, సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు సైతం స్థలాలు కేటాయించాలని కోరారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని వడకపల్లి కోట అభివృద్ధి కోసం ఎన్‌ఓసి జారీ చేయాలని ఇప్పటికే కలెక్టర్ ను కోరడం జరిగిందని, వెంటనే మంజూరు చేసేలా అధికారులతో సమన్వయం చేయాలని అమీన్‌పూర్ తహసీల్దార్ వెంకటేశంకు సూచించారు. లేనిపక్షంలో కోట్ల అభివృద్ధి కోసం హెచ్‌ఎండిఏ ద్వారా మంజూరైన పది కోట్ల రూపాయల నిధులు వెనక్కి వెళ్లిపోతాయని తెలిపారు. అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని లాలాబావి కాలనీ, చక్రపురి కాలనీలలో సీసీ రోడ్ల నిర్మాణం కోసం గతంలో శంకుస్థాపన చేయడం జరిగిందని, హైడ్రా పేరుతో పనులు ఆపడం సమంజసం కాదని అన్నారు. రెవెన్యూశాఖ అధికారులు హైడ్రా అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు. అన్ని శాఖల అధికారులు ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సమావేశంలో డిఆర్డిఏ పిడి జ్యోతి, అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యారావు, తహసిల్దారులు, వెంకటేష్, హరిబాబు, హెచ్‌ఎండిఏ డిఈ రామారావు, ఎక్సైజ్ సీఐ పరమేశం, తదితరులు పాల్గొన్నారు.



స్వాధీనం చేసుకున్న వస్తువులతో పోలీసులు

## అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్ట్

### పరారీలో మరో ఇద్దరు.. వెండి, నగలు స్వాధీనం

**పెద్దశంకరంపేట, జూన్ 3, ప్రభాతవార్త :** అంతర్ జిల్లా దొంగలను పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ కథనం ప్రకారం... గతనెల 14న పెద్దశంకరంపేట మండలం చీలపల్లిలో కిలోకి పైగా బంగారం, రెండున్నర కిలోల వెండిని దొంగలు దోపిడీ చేశారు. ఈ కేసులో ఇటీవల నిందితుల నుంచి 94 తులాల బంగారం, కిలోన్నర వరకు వెండిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మిగతా బంగారం కోసం దర్యాప్తు చేస్తున్న పోలీసులకు నిందితులు గతంలో చోరీ వివరాలు వెల్లడించారు. దీంతో పోలీసులు తమ దర్యాప్తును వేగవంతం చేయడంతో కామారెడ్డిజిల్లా వర్నిలో 3, నసురుల్లాబాద్లో 4. ఎల్లారెడ్డిలో 4 దొంగతనాలతో పాటు సిరిసిల్ల తదితర ప్రాంతాలలో ఈ దొంగలపై 23 కేసులు ఉన్నట్లు గుర్తించామన్నారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం గోప్యానాయక్ తండాకు చెందిన ప్రధాన నిందితుడు జైరాం యాదవ్‌ను విచారించాగా వీరి బంధువులైన మరో ప్రధాన నిందుతుడు రాథోడ్ ఇప్పుసింగ్, బానోత్ సురేఖ.బానోత్ మీరిబాయిలను బుధవారం ఉదయం చంద్రాన్నాయక్ తండా వద్ద అదుపులోనికి తీసుకొని విచారించగా వారినుండి 14.2 తులాల బంగారు ఆభరణాలు. 87 తులాల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. ఇందులో రాథోడ్ సుగుణాబాయి, బానోత్ సుభాష్లు ఇద్దరు పరారీలో ఉన్నారని వారివద్ద చీలాపల్లి కేసుకు సంభందించిన బంగారం ఉన్నట్లు సమాచారం ఉందని వారిని త్వరలో పట్టుకుంటామన్నారు. ఈ కేసులను ఛేధించిన అల్లాదుర్గం సీఐ రేణుకారెడ్డి, ఎస్ఐలు ప్రవీణ్‌రెడ్డి, శంకర్, పోచయ్య, సిబ్బంది రామిసింగ్. వినోద్‌లను డీఎస్పీ అభినందించారు.

## అదనపు కట్నం కేసులో నిందితుడికి ఏడాది జైలుశిక్ష

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

అదనపు కట్నం వేధింపు కేసులో నిందితుడికి ఒక సంవత్సరం జైలు శిక్ష, జరిమానా విధిస్తూ సిద్దిపేట ఒకటవ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు న్యాయమూర్తి తరుణి బుధవారం తీర్పునిచ్చినట్లు సీపీ రష్మీ పెరుమాళ్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా కేంద్రానికి చెందిన కొత్వాల్ లహరిక(23) అదనపు కట్నం కోసం వేధిస్తున్నారంటూ భర్త కొత్వాల్ సందీప్(29)పై టూ టౌన్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. న్యాయస్థానంలో పూర్తిస్థాయి విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి తరుణి నిందితుడికి ఏడాది జైలుశిక్ష, రూ.10 వేల జరిమానా, వరకట్న నిషేధ చట్టం కింద మరో రూ.10 వేలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చినట్లు సీపీ రష్మీ పెరుమాళ్ తెలిపారు. కేసులో నిందితుడికి శిక్ష పడేలా ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ లావణ్య కోర్టులో బలమైన వాదనలు వినిపించి సాక్ష్యాలను వివరించారని తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బంది సాక్షులను సకాలంలో కోర్టులో ప్రవేశపెట్టి కేసు విజయవంతం కావడానికి శిక్ష పడటానికి కృషి చేశారని తెలిపారు. బాధితురాలికి న్యాయం జరిగేలా శ్రమించిన పోలీసు అధికారులు, సిబ్బంది,పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను సీపీ అభినందించారు.

## చికిత్స పొందుతూ యువకుడి మృతి

**సిర్గాపూర్, జూన్ 3, ప్రభాతవార్త:** పురుగుల మందు తాగి ఒక యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని సూర్యా తండాలో జరిగింది. ఎస్ఐ మహేష్ కథనం ప్రకారం... తండాకు చెందిన మోహన్(32) భార్య సుగుణల మధ్య తరుచూ గొడవలు జరుగుతుండేవి. మూడునెలల క్రితం భార్య సుగుణ పుట్టింటికి పిల్లలతో వెళ్లిపోయిందన్నారు. భార్య, పిల్లలు లేకపోవడంతో జీవితంపై విరక్తిచెందిన మోహన్ గైరాన్‌తండావద్ద పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నం చేశాడన్నారు. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్సపొందుతూ మృతి చెందాడని ఎస్ఐ మహేష్ వివరించారు.

## ఆర్ఎంపి డాక్టర్ అదృశ్యం

**నిజాంపేట్, జూన్ 3 ప్రభాతవార్త :** ఆర్ఎంపి డాక్టర్ అదృశ్యమైన ఘటన నిజాంపేట్ మండలంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... బాచేపల్లికి చెందిన ఆర్ఎంపి డాక్టర్ కె.శ్రీధర్‌రెడ్డి మంగళవారం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు అన్నిచోట్ల వెతికినా అచూకి లభించలేదు. దీంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అతడి ఆచూకి తెలిసిన వారు నిజాంపేట పోలీస్‌స్టేషన్‌లో తెలపాలని పోలీసులు కోరారు.

## నల్లవాగు డ్యాం నుంచి మట్టి అక్రమంగా తరలింపు

**సిర్గాపూర్, జూన్ 3, ప్రభాతవార్త:** మండలంలోని నల్లవాగు డ్యాం నుంచి అక్రమార్కులు కొందరు మట్టిని తరలిస్తున్నా అధికారులు తమకేం పట్టనట్లుగా వ్యవహరించడం సరికాదని రైతులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. రెండు జేసీబీ, 15 నుంచి 20 ట్రాక్టర్‌లతో పగలు, రాత్రి తేడా లేకుండా మట్టిని ఇటుక బట్టీలకు తరలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమంగా మట్టి రావాణా కొనసాగుతున్నా అధికారులు పట్టనట్లుగా వ్యవహరిస్తుండంతో ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## రాత్రి వేళల్లో మట్టి దందా

**సదాశివపేట, జూన్ 3 ప్రభాతవార్త :** రాత్రి అయితే చాలు మట్టి మాఫియా విరుచుకు పడుతుంది. సరైన నిఘా లేకపోవడంతో అదును చూసి రాత్రిలలో జెసిబి లతో మట్టిని తోడేస్తున్నారు. గతంలో ముబారక్‌పూర్ బి గ్రామ వద్ద మంజీర పరిపాక ప్రాంతం నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్నరని ఫారెస్ట్ అధికారులకు ఫిర్యాదు చేసిన విషయం విధితమే. అధికారుల కండ్లుగప్పి మధ్య రాత్రిలో మట్టి మాఫియా అక్రమంగా మధ్య తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దీనివలన గ్రామాలలోని రోడ్లు కూడా ధ్వంసం అవుతున్నాయని ఫిర్యాదులు వచ్చాయి. సదాశివపేట మండలం నిజాంపూర్ గ్రామ పరిధిలో మంజీర పరివాహక ప్రాంతం నుండి నిజాంపూర్ గ్రామం మాజీ ఎంపీటీసీ మాధవరెడ్డి అక్రమంగా మట్టి తరలిస్తున్నారని సమాచారం అందడంతో ఫారెస్ట్ అధికారులు మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో అడ్డుకొని జెసిబి ని నాలుగు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు నిజాంపూర్ గ్రామ సర్పంచ్ జొర్రీ గల తులసి సత్యనారాయణ తెలిపారు.

## బొమ్మారెడ్డి గూడెంలో గిరిజన కుటుంబంపై దాడి

**చౌటకూరు, జూన్ 3, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బొమ్మారెడ్డి గూడెంలో గిరిజన కుటుంబంపై చోటుచేసుకున్న దాడి కలకలం రేపింది. కుటుంబ సభ్యులు కథనం ప్రకారం... మంగళవారం రాత్రి 1 గంటల ప్రాంతంలో గేదె కనిపించకపోవడంతో జావత్ వాల్కీబాయి, అరవింద్, అభిలాష్‌లు గేదెకోసం గాలిస్తుండగా బొమ్మారాజు అంజయ్య, రమేష్, విష్ణు, భూమయ్య మత్తులో దాడికి పాల్పడ్డారని బాధితులు ఆరోపిస్తున్నారు. దాడిలో గాయపడిన క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సంగారెడ్డి ఆసుపత్రికి తరలించారు. దాడిచేసి గాయపర్చిన వ్యక్తులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి న్యాయం చేయా లని బాధిత కుటుంబ సభ్యులు, గిరిజన సంఘం నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## ఘనంగా శ్రీమత్ సుందరకాండ సప్తాహ్నిక యజ్ఞం



వివేకనగర్ ఆంజనేయస్వామి దేవాలయంలో సుందరకాండ హోమం నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి, జూన్ 3 ప్రభాతవార్త :**
చిక్కడపల్లి వివేకనగర్ ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రీమత్ సుందరకాండ సప్తాహ్నిక యజ్ఞములో భాగంగా బుధవారం శాస్త్రోక్తంగా సుందరకాండ హోమం నిర్వహించారు. ఆలయం పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ జానకి సుధాకర్, మాచర్ల దేవనాథం, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా అవాహిత దేవతామంటపారాధన, శ్రీమత్ సుందరకాండ హోమం, ప్రదోషకాల పూజ, నవగ్రహ హోమం, ఆరగింపు, మంగళహారతి, మంత్రపుష్పం, రాజోపచార చతుర్వేద అవధారలు ఆలయ అర్చకులు బుగ్గ లక్ష్మీపతి శర్మ, కందాళ వేంకటాద్రి నేతృత్వంలో శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాద వితరణ జరిగింది.

## ప్లాస్టిక్ వాడకాన్ని నివారిద్దాం: మురళీమోహన్ రాజు



కార్యక్రమంలో పాల్గొన్న పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు తదితరులు

**చిక్కడపల్లి జూన్ 3 ( ప్రభాతవార్త):**
ప్లాస్టిక్ పెనుభూతాన్ని సమిష్టి కృషితో పెకలించాలని పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు పేర్కొన్నారు. బుధవారం గాంధీనగర్ లోని బి.సి.ప్రజా చైతన్య సమాఖ్య భవన సముదాయంలో పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వాడకాన్ని నివారిద్దాం అనే అంశంపై కవిసమ్మేళనం జరిగింది. ఈసందర్భంగా ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మురళీమోహన్ రాజు రాజు పాల్గొని మాట్లాడుతూ దేశాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల్లో ప్లాస్టిక్ అనేది మనకు కనిపించని పెనుభూతం లాంటిది. ప్లాస్టిక్ వాడకాన్ని నివారించకపోతే భవిష్యత్తు తరాలకు తప్పు చేసిన వారిగా మిగిలిపోతామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రముఖ కవి జింకా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం అనేది మానవ జీవితంలో ఒక భాగంగా మారడం ఎంతో బాధాకరం. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సాధ్యమైనంత వరకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని కోరారు. ఈకార్యక్రమంలో కవులు డి.కె.చదువుల బాబు, పల్లా వెంకట రామారావు, కాశీవరపు వెంకట సుబ్బయ్య, కంభం పామిలేటి, రచయితలు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా సొసైటీ ఎన్నికలు

**-మెట్రో వాటర్ వర్క్స్ టీఎన్జీవోస్ అధ్యక్షులు సాయినాథ్ గౌడ్**

**అత్తాపూర్ జూన్3 ,ప్రభాతవార్త :**
మైలార్‌దేవ్‌పల్లి టీఎన్‌జీవో హౌసింగ్ సొసైటీకి బుధవారం జరిగిన ఎన్నికలు నిబంధనలకు విరుద్ధంగా కొందరు అధికారులు డబ్బులకు అమ్ముడుపోయి అక్ర మార్కులకు అండగా నిబంధనలు పాటించకుండా ఎన్నికలు నిర్వహించారని మెట్రో వాటర్ వర్క్స్ టీఎన్జీ వోస్ అధ్యక్షులు సాయినాథ్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ... ఎన్నికల నోటిఫికేషన్ తో కోర్టుకు వెళితే కొట్టేస్తారనె కారణంతో కోర్టు సెలవు ఉన్న సమయంలో నోటిఫికేషన్ ఇచ్చి వెంటనే ఎన్నికలు నిర్వహించారు. గతం లో అనేక అక్రమాలకు పాల్పడ్డ వ్యక్తులే మళ్ళీ సొసైటీ లో అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శిగా నియమితుల య్యారని మండిపడ్డారు. ప్రస్తుతం ఎన్నికైన ప్రధాన కార్యదర్శి గతంలో 50 ప్లాట్లను అక్రమంగా తన కుటుంబ సభ్యులపై రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. ఈ విషయంపై ప్రభుత్వ అధికారులే నివేదికలు ప్రభుత్వానికి పంపించారు. వారి తప్పులు కప్పిపుచ్చుకోవడానికి తిరిగి ఎన్నికలు నిర్వహించి నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఎన్నికల నిబంధనల ప్రకారం నామినేషన్ వేసే అభ్యర్థికి ఒక ప్రపోజర్, మరొక సెకండర్ ఉండాలని ఐదు మందిని కమిటీలో నియమించారు. అంటే అక్కడ పది మంది సభ్యులు ఎన్నికలకు హాజరు కావాలి. వచ్చిన ఐదు మందితోనే కమిటీని ఏర్పాటు చేయ డం హాస్యాస్పదం అన్నారు.ఇది ఎన్నికల నిర్వహణకు పూర్తి వ్యతిరేకమని డబ్బులకు అమ్ముడుపోయిన అధి కారులు నిబంధనలు పట్టించుకోకుండానే ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల నిర్వహించిన తీరుపై ఉన్న తాధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు ట్రిబ్యునల్ లో ఛాలెంజ్ చేసి రద్దు చేయిస్తానన్నారు.

## చట్ట సభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి




**అత్తాపూర్ జూన్3 ,ప్రభాతవార్త :**
చట్ట సభల్లో మహిళలకు కేంద్ర ప్రభుత్వం వెంటనే 33 శాతం మహిళ బిల్లును అమల చేయాలని పలువురు భారత జాతీయ మహిళా సమాఖ్య నేతలు పేర్కొన్నారు.బుధవారం సిపిఐ రాజేంద్ర నగర్ మండల కార్యాలయం ఏఆర్ దేవరాజ్ భవన్‌లో భారత జాతీయ మహిళా సమాఖ్య ఎన్ఎఫ్ఐడబ్ల్యు రాజేంద్ర నగర్ మండలం నిర్మాణ కౌన్సిల్ సమావేశాన్ని రాజేంద్రనగర్ మహిళా సమాఖ్య మండలం కార్యదర్శి కన్యగారి లక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు.ఈకార్యక్రమానికి,ముఖ్య అతిథిగా, భారత జాతీయ మహిళా సమాఖ్య ఎన్ఎఫ్ఐడబ్ల్యు రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి పైమీద పాల్గొని మాట్లాడుతూ... గీతా ముఖర్జీ పోరాటాల ఫలితంగా నాటి నుండి నేటి వరకు ఆమోదం నోచుకోలేని బూటకపు వాగ్దానాలతో మహిళలను మభ్యపెడుతున్న కేంద్ర ప్రభుత్వం కుంటి సాకులతో 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిబంధనలు లేకుండా,తక్షణమే అమలు చేయాలని అన్నారు. రాజేంద్రనగర్ మండలం మహిళా సమాఖ్య కమిటీ యధావిధిగా కొనసాగుతుందని అధ్యక్షురాలుగా కే మునేశ్వరి , ప్రధాన కార్యదర్శిగా కన్యగారి లక్ష్మి , సహాయ కార్యదర్శి కే వాణి ,ఎం సుగుణ మౌనిక ,ఉపాధ్యక్షులుగా సయ్యద్ రేష్మ ,శాంతమ్మ ,జ్యోతి కార్యవర్గ సభ్యులుగా వి సునీత ,వి సుమలత, భారతమ్మ ,ఎం సరూప పద్మా గౌడ్ , కే శారద ,జి. రాములమ్మ ,ఊర్మిళ ,సుజాత ,వనమ్మ తదితరులతో కమిటీ యధావిధిగా కొనసాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం కార్యదర్శి జి సత్యం సహాయ కార్యదర్శి దర్శనాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న లక్షలాది ఉద్యోగాలను భర్తీ చేయాలి




సమావేశంలో మాట్లాడుతున్న రోషన్‌కుమార్ సిన్హా

**సైఫాబాద్, జూన్3 ప్రభాతవార్త:** యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పోరాటాలు ఉధృతం చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) జాతీయ అధ్యక్షుడు రోషన్‌కుమార్ సిన్హా పిలుపునిచ్చారు. బుధవారం హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్‌లో జరిగిన ఎఐవైఎఫ్ రాష్ట్ర సమితి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగం, విద్యా సంక్షోభం, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ , కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఖ్య పెరుగుదల, పెరుగుతున్న ఫీజులు, సామాజిక అసమానతలు వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించడం జరిగిందన్నారు. మోదీ ప్రతి ఏడాది రెండు కోట్లు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి యువతను మోసం చేశారని, పదేళ్ళకు పైగా అధికారంలో ఉన్నప్పటికి నిరుద్యోగ సమస్య మరింతగా తీవ్రమైందన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న లక్షలాది ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయరాదని డిమాండ్ చేశారు. వీటిపైన యువత విస్తృతంగా ప్రచారం చేసి ఉద్యమాలను చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వలిఉల్లాఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర, కార్యనిర్వాహక అధ్యక్షుడు నెర్లకంటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్‌కు అదనంగా డబ్బులు వసూలు చేస్తున్న బంకులపై చర్యలు తీసుకోవాలి



మహేష్‌కుమార్‌గౌడ్, వివేక్ వెంకటస్వామికి వినతి పత్రాలను అందజేస్తున్న రుద్రాక్ష మల్లేష్

**సైఫాబాద్, జూన్ 3 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేటు పంపుల్లో ఒక కిలో గ్యాస్‌కు అదనంగా 24 రూపాయలు వసూలు చేస్తున్న బంకులపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అఖిల భారత అసంఘటిత కార్మిక, ఉద్యోగుల కాంగ్రెస్ (కెకెసి) తెలంగాణ ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ విభాగం కార్యదర్శి రుద్రాక్ష మల్లేష్ కోరారు. ఈ మేరకు బుధవారం టిపిసిసి అధ్యక్షుడు బి.మహేష్ కుమార్‌గౌడ్, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామికి ఆయన వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ ప్రభుత్వ బంకుల్లో కిలో గ్యాస్‌కు చట్ట ప్రకారంగా తీసుకుంటుంటే, ప్రైవేటు పెట్రోల్ బంకుల్లో కిలో గ్యాస్‌కు 24 రూపాయలకు అదనంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఫుల్ ట్యాంక్‌కు మరో 100 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని, తక్షణమే కిలో గ్యాస్‌పై 24 రూపాయల అక్రమంగా వసూలు చేస్తున్న బంకులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆదే విధంగా హైదరాబాద్ నగరంలో 3 లక్షలకు పైగా ఆటో డ్రైవర్లు ఆటోలపై జీవనం సాగిస్తున్నారని, ప్రభుత్వం తీసుకువచ్చిన మహాలక్ష్మి ఉచిత బస్ ప్రయాణంతో ఆటో డ్రైవర్లకు బాడుగులు లేక అల్లాడిపోతున్నారని, అనేక మంది ఆర్థిక ఇబ్బందులు ఎదురొ కంటున్నారని, కొంత మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో మీటర్ చార్జీలు మినిమం 50 రూపాయలకు, 1 కిలోమీటర్‌కు అదనంగా 20 రూపాయలకు పెంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కే.శరత్‌కుమార్, మహమ్మద్ ఫరూక్, సత్యనారాయణగౌడ్, నాగరాజ్, బాలకోటి, విప్లవ్‌కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రిడేషన్‌తో సంబంధం లేకుండా జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి




సమావేశంలో ప్రసంగిస్తున్న సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య

**చిక్కడపల్లి జూన్ 3 (ప్రభాతవార్త):** సుప్రీంకోర్టు తీర్పుతో సంబంధం లేకుండా, వర్కింగ్ జర్నలిస్ట్స్ యాక్ట్ ప్రకారం అన్ని కేటగిరీల్లోని జర్నలిస్టులకు ప్రభుత్వం వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం డిమాండ్ చేసింది. బుధవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ లో సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగింది.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు కావస్తున్నా.. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై ఎలాంటి పురోగతి లేకపోవడం విచారకరమని సీనియర్ జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, సుప్రీంకోర్టు తీర్పు, ప్రభుత్వ వైఖరి తదితర అంశాలపై చర్చించి పలు కీలక తీర్మానాలు చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నైశిదం సత్యనారాయణ మూర్తి, తెలంగాణ జనసమితి గ్రేటర్ బీసీ సెల్ అధ్యక్షుడు జశ్వంత్, సీనియర్ జర్నలిస్టులు తీగవరపు శాంతి, నాగవాణి, సొసైటీ కోశాధికారి తన్నీరు శ్రీనివాస్, డైరెక్టర్లు యర్రమిల్లి రామారావు, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు ఆరోగ్యానికి 'రెండు కోతలు'!

**- ఆరోగ్య భద్రత, ఈహెచ్ఎస్ పేరుతో కటింగ్‌లు**

**జూబ్లీహిల్స్, జూన్ 3, ప్రభాతవార్తః**
పోలీసుల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఇప్పుడు పోలీసుల పాలిట భారంగా మారుతుంది. ఆరోగ్య భద్రత పేరుతో జీతంలో కోత పెట్టిన ప్రభుత్వం ఇప్పుడు ఈహెచ్ఎస్(ఎంప్లాయిస్ హెల్త్ స్కీం) పేరుతో మరో కోత పెడుతుంది. ఫలితంగా ఆరోగ్యానికి సంబంధించి పోలీసులకు ప్రతి నెల ఇప్పుడు రెండు కోతలు పడుతున్నాయి. పోలీసుల ఆరోగ్య భద్రత కోసం పోలీసు శాఖ చాలా ఏళ్ల క్రితం ఆరోగ్య భద్రత పేరుతో పథకాన్ని తీసుకొచ్చింది. తద్వారా పోలీసు జీతంలో కోతలు విధించి ఆరోగ్య భద్రత కల్పించింది. ఆయా పోలీసు తోపాటు వారి కుటుంబ సభ్యులకు, వారిపై ఆధారపడే తల్లిదండ్రులకు ఈ అవకాశాన్ని కల్పించింది. ప్రభుత్వ ఆసుపత్రులతోపాటు, కొన్ని ఒప్పందం కుదుర్చుకున్న ప్రైవేటు ఆసుపత్రులలో ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే అనారోగ్యం బారిన పడినా, శస్త్ర చికిత్సలు అవసరమైనా పోలీసులు ఈ పథకాన్ని వినియోగించుకొనేవారు. ఆసుపత్రిలో చికిత్సల నేపథ్యంలో దాదాపు 80 నుంచి 100 శాతం వరకు ఆసుపత్రులలో చెల్లింపులు జరిగేవి. బిల్లుల చెల్లింపు విషయంలో ప్రభుత్వం వైపు నుంచి జరిగే ఆలస్యం నేపథ్యంలో కొన్ని సందర్భాలలో ప్రైవేటు ఆసుపత్రులు చికిత్సను సైతం అనుమతించని సందర్భాలు ఉన్నాయి. కాగా తాజాగా ప్రభుత్వం పోలీసులకు ఎంప్లాయిస్ హెల్త్ స్కీంను వర్తింపజేయాలని భావించి అమలు చేసింది. ఈ క్రమంలోనే పోలీసు అధికారి జీతంలోని బేసిక్ అలవెన్స్‌లో 1.5 శాతం ఈహెచ్ఎస్‌కు వర్తింపజేస్తూ అధికారి జీతంలో కోత విధిస్తుంది. ఈ నెల నుంచి ఈహెచ్ఎస్‌ను వర్తింపజేయడంతో పోలీసుల జీతంలో ఒకవైపు ఆరోగ్య భద్రత పేరుతో మరోవైపు ఈహెచ్ఎస్ పేరుతో రెండు కత్తిరింపులు జరుగుతున్నాయి. రెండింటికి డబ్బులు వసూలు చేస్తున్న ప్రభుత్వం ఏ పథకం ఎందుకు ఉపయోగపడుతుందనే విషయాన్ని స్పష్టం చేయాల్సిన అవసరం ఉందని పోలీసులు భావిస్తున్నారు. లేదంటే ఏదైనా ఒక పథకాన్ని అమలు చేసి మరో పథకానికి కత్తిరిస్తున్న డబ్బులను నిలిపివేయాలని కోరుతున్నారు. అంతేకాకుండా ఆరోగ్యభద్రత ఫండ్ పేరుతో ప్రతి నెల ఉద్యోగి నుంచి వేల రూపాయల్లో డబ్బులు కత్తిరిస్తుంది. 20 పైసల సాధారణ వడ్డీతో సదరు ఉద్యోగి తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. అయమితే ఎవరైనా ఉద్యోగి డబ్బులు అవసరమని భావించి రుణానికి దరఖాస్తు చేసుకుంటే నెలలు దాటుతున్నా ఆయా డబ్బులు అర్జీదారుడి ఖాతాలోకి చేరడం లేదు. దాదాపు మూడేళ్లుగా అర్జీలు పెట్టుకున్నవారి ఖాతాల్లోకి చాలా అరుదుగా ఈ రుణాలు వచ్చి చేరాయి. కోతల పేరుతో కత్తిరిస్తున్న డబ్బులు పోలీసులకు ఉపయోగపడేలా సత్వర చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## ఫోర్జరీ పత్రాలతో ఇన్స్యూరెన్స్ క్లెయిమ్ ..నిందితుల అరెస్ట్

**అప్జల్‌గంజ్,జూన్ 3ప్రభాతవార్త:** మరణించిన వ్యక్తుల డేటాను దుర్వినియోగం చేస్తూ,ఇన్సూరెన్స్ క్లెయిమ్ మోసానికి పాల్పడిన నిందితులను సుల్తాన్‌బజార్ పోలీసు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సుల్తాన్‌బజార్ ఇన్‌స్పెక్టర్ జి. నరేష్ కథనం ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్ మండలం,గ్రామానికి చెందిన మాజీ ఉద్యోగి బోడకృష్ణ(47) ,అదే ప్రాంతానికి చెందిన స్టార్ హెల్త్ ఏజెంట్‌గా పనిచేస్తున్న మాల్దే మహేష్ (44), నగరంలోని అల్మాస్‌గూడ రోడ్ నెంబర్ 5,శ్రీహోమ్స్‌లో నివసించేమడసిరవార వంశీకృష్ణ(30),స్టార్ హెల్త్ సంస్థలో సెల్స్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. కాగానిరాశ్రయుడైన తలారి వెంకటయ్య పేపర్లు,ఏరుకుని, ఇనుము అమ్మే దుకాణంలో విక్రయించి,వచ్చినడబ్బుతో భార్యతోనన కలిసి జీవనం సాగిస్తున్నారు.ఈక్రమంలో హెల్త్ ఏ జెంట్ మహేష్,స్టార్ హెల్త్ సేల్స్ మేనేజర్, బోడకృష్ణలు,ముగ్గురరు కలిసి నకిలీ పత్రాలతో ఇన్స్యూరెన్స్ క్లెయిమ్ పొందడానికి పథకం,రచించారు.తలారి వెంకటయ్య పేరిట 2024 డిసెంబర్ 27న వ్యక్తి గత ప్రమాద భీమా పాలసీ జారీ చేయబడింది.అందులో బోడ శ్రీకృష్ణను నామినిగా పేర్కొన్నడంతో పాటు కుటుంబ సభ్యులంతా మరణిం చారని,సంబంధిత వివరాలన్నీ తన ద్వారానే జరపాలని పట్టుబడంతో అనుమానం వచ్చినఇన్స్యూరెన్స్ అధికారులు స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ సంస్థ సికింద్రాబాద్‌లో ఛీఫ్ విజిలెన్స్ అధికారిగా పని చేస్తున్న రిటైర్డ్ ఎస్పీ మొహ మ్మద్ అబ్దుల్‌బారీకి అంతర్గత విచారణ బాధ్యతలు అప్పగిం చారు. నామిని, ఏజెంట్‌తో కలిసి ఎఫ్ఐఆర్,ఇంక్వెస్ట్ రిపోర్ట్స్, పోస్టుమార్టంతో పాటు ఇతపత్రాలను ఫోర్జరీచేసి, మరణ తేదిని 2025 ఏప్రిల్28గా చూపించి భీమాక్లెయిమ్ నిజమైనదిగా చూపించేందుకుగాప్రయత్నించినట్లు తెలిపారు. అసలు రికార్డుల ప్రకారం..తలారి వెంకటయ్య పేపర్లువేరుకుంటూ 2023,జనవరి9వ తేదిన చాదర్‌ఘాట్ గణేష్‌టెంపుల్ వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ తగిలి అపస్మా రస్థితిలో మరణించినట్లు,శ్రీకృష్ణ తాను మృత్యుడికి బావ మరిదిని అని,తప్పుడు సమాచారం ఇచ్చిమృత్యుడి కుటుంబ సభ్యులంతా మరణించినట్లు తెలిపారు.కంపెనీతే సంబంధిత సమాచారం మొత్తం తన ద్వారానే జరపాలని పట్టుబట్టినట్లు విచారణలో వెల్లడి అయ్యిందని తెలిపారు.విజిలెన్స్ అధికారినివేధిక మేరకు ఇన్సూరెన్స్ సంస్థ సుల్తాన్‌బజార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఈ మేరకుసుల్తాన్‌బజార్ పోలీసులు కేసు నమోదు చేసుకుని పోర్జరీ పత్రాలతో ఇన్స్యూరెన్స్ కంపెనీకే టోకరావేసేందుకు ప్రయత్నించిన బోడ శ్రీకృష్ణ, మాల్దెమహేష్,మడసిరవార వంశీకృష్ణలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సి.ఐ నరేష్ తెలిపారు.

### ప్రజలకు మరింత చేరువలో ఎంఎంసీ వెటర్నరీ విభాగం

**హైదరాబాద్, జూన్ 3,ప్రభాతవార్త:**
మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కుక్కల బెడద, పశువుల సంబంధిత ఫిర్యాదులు, కోతుల బెడద, మృత జంతువుల తొలగింపు తదితర సమస్యలపై ప్రజలకు సత్వర సేవలు అందించేందుకు జోన్‌లు, సర్కిళ్ల వారీగా వెటర్నరీ అధికారుల సంప్రదింపు వివరాలను ఎంఎంసీ వెటర్నరీ విభాగం విడుదల చేసింది. ప్రజలు తమ ప్రాంతాల్లో ఎదురయ్యే వెటర్నరీ సంబంధిత సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి త్వరితగతిన పరిష్కారం పొందవచ్చని వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మల్కాజిగిరి జోన్ పరిధిలోని కీసర, ఆల్వాల్, బోయిన్‌పల్లి, మౌలాలి, మల్కాజ్‌గిరి సర్కిళ్లకు చెందిన ప్రజలు డా. టి. సంజయ్ 9247540129 ను, ఉప్పల్ జోన్ పరిధిలోని ఘట్‌కేసర్, కాప్రా, నాచారం, బోడుప్పల్ వాసులు డా. కె. శ్రీనివాస్ రావు 8712034408 ను, ఉప్పల్ ప్రాంత వాసులు డా. పి. ప్రసన్న – 8712499203 నెంబర్ కు సంప్రదించవచ్చునని తెలిపారు. అలాగే ఎల్బీ నగర్ జోన్ పరిధిలోని నాగోల్, హయత్‌నగర్ వాసులు డా. పి. శ్యామ్ సుందర్ 9063421353, సరూర్‌నగర్, ఎల్బీ నగర్ వాసులు డా. డి. బీక్యా 9063836131 నెంబర్ కు సంప్రదించవచ్చునన్నారు. ప్రజలు తమ ప్రాంతాల్లోని వెటర్నరీ సంబంధిత సమస్యలను సకాలంలో తెలియజేసి మున్సిపల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఎంసీ కమిషనర్ వినయ్ క్రిష్టా రెడ్డి కోరారు.

# కవితాగానంలో వెల్లివిరిసిన తెలంగాణ ప్రజాకళ




సన్మానగ్రహీతలైన కవులతో నరసింహారెడ్డి, విజయ్‌కుమార్, ముచ్చర్ల తదితర అతిథులు

**రవీంద్రభారతి, జూన్ 3 ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో సంచాలకుడు డా. ఏనుగు నరసింహారెడ్డి పర్యవేక్షణలో రవీంద్రభారతి ప్రాంగణంలోని పాల్కురికి సోమన్న (ఘంటసాల) ఆరుబయలు కళామందిరంలో తెలంగాణ ప్రజాకళ శీర్షికన 99 రోజుల సాంస్కృతిక మహోత్సవం 63వ రోజు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని నిర్వహించిన కవిసమ్మేళనంలో పలువురు ప్రముఖ కవుల అద్భుత కవితాగానంతో తెలంగాణ ప్రాశస్త్యం వెల్లివిరిసింది. రాయారావు సూర్యప్రకాష్‌రావు నిర్వహణలో జరిగిన ఈ కవిసమ్మేళనంలో కవులు వెన్నెల సత్యం, అంకం మనోహర్, సరికొండ నరసింహరాజు, కాసుల లింగారెడ్డి, కాంచనపల్లి రాజేందర్ రాజు, లిఖిత్‌కుమార్ గోదా, ఇంద్రావత్ రాహుల్‌నాయక్, మహ్మద్ హస్సేన, కటుకోజ్వుల రమేష్, పొన్నం రాజయ్య, పాటి మోహన్‌రెడ్డి, సిహెచ్.ఆంజనేయులు, ముదిగొండ సంతోష్, నాగవర్మ ముత్యం, నాగిళ్ళ రమేష్, సుంకర రమేష్, వి.పి.చందన్‌రావు. వేణుశ్రీ సుదర్శనం, సురారం శంకర్, నర్రా ప్రవీణ్‌రెడ్డి, బూర్గు గోపీకృష్ణ, సందీప్ ఒటారికారి, అనుముల ప్రభాకరాచారి, వడిచెర్ల సత్యం, స్వప్న కొండమడుగు వారి వారి కవితలతో ఆలోచింపజేసి ఎంతగానో ఆకట్టుకున్నారు. కవిసమ్మేళనానికి ముందు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు విద్యానందచారి, బాలుప్రసాద్, అమూల్య, స్పందన, బందంరాజు తదితరులు పలు తెలంగాణ ఆవిర్భావ గీతాలతో చైతన్యపరిచి ఉర్రూతలూగించారు. విద్యానందచారి వ్యాఖ్యానం సందర్భోచితంగా అలరించింది. చివరిగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సంచాలకుడు డా. ఏనుగు నరసింహారెడ్డి కవులను ఘనంగా సన్మానించారు.

## ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తీరుస్తాం : మాజీ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



పనులను పరిశీలిస్తున్న వెంకటేష్ గౌడ్

**కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 2, ప్రభాతవార్త**
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి ప్రధాన రహదారిలో ఎల్లమ్మ చెరువు మహంకాళి నగర్ పెట్రోల్ బంక్ వద్ద మ్యాన్ హోల్స్ నుండి వరద నీరు పొంగి రోడ్డు మీద ప్రవహించడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మంగళవారం రాత్రి బుధవారం రోజు కూడా జల మండలి ఉన్నతధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ నీటి పారుదల, రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో డ్రైనేజీ పైప్ లైన్ ధ్వంసమై సమస్య మొదలైందని, గత వారం రోజుల నుండి ప్రజల ఇబ్బందులను గుర్తించి పలుమార్లు సందర్శించి, నివారణ చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. సమస్యను పరిష్కరించడానికి శేరిలింగంపల్లి శాసన సభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరెకపూడి గాంధీతో, అధికారులతో మాట్లాడి మరమ్మత్తు పనులు చేస్తున్నామని తెలియచేసారు. అధికారులతో కలిసి అక్కడే ఉండి ఎల్లమ్మ చెరువు వద్ద నీటి పారుదల పైప్ లైన్ నిర్మాణ పనులలో భాగంగా గతంలో తవ్విన గుంతలో జమైన నీటిని మోటార్ సహాయంతో తొలగించి సమస్యను పరిష్కరించామని తెలియచేసారు. వాటర్ పైప్ లైన్ నిర్మాణ పనులు, రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసికట్టుగా పనిచేసి ప్రజలకు ఇబ్బందులు ఎదురవ్వకుండా చూడాలని అన్నారు. ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు వయా ఎల్లమ్మ బండ ప్రధాన రహదారి 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నందున కొన్ని ఇబ్బందులు కూడా ఎదురవ్వుతున్నాయని వాటిని ప్రజలు అర్థం చేసుకుని నిర్మాణ పనులు పూర్తయ్యేవరకు ఓపికతో ఉండాలని, రోడ్డు విస్తరణ జరిగితే మన ఎల్లమ్మబండ ప్రధాన రహదారి ట్రాఫిక్ కష్టాలు తొలగి ప్రయాణం సాఫీగా సాగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జల మండలి సైబరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంతోష్ రెడ్డి, డైరెక్టర్ నారాయణ, కూకట్‌పల్లి జోన్ జీఎం హరి శంకర్, డిజిఎం శ్రీనివాస్ రాజు.నాయకులు పాండు గౌడ్, పోశెట్టి గౌడ్, జిల్లా గణేష్, కాశినాథ్ యాదవ్, మరెళ్ల శ్రీనివాస్, షౌకత్ అలీ మున్నా, గుడ్ల శ్రీనివాస్, అంజయ్య యాదవ్, ఖలీమ్, మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మేరు ఆత్మ గౌరవ భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలి



టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కు వినతి పత్రం అందజేస్తున్న మేరు ఆత్మ గౌరవ భవన ట్రస్ట్ ప్రతినిధులు

**చార్మినార్,జూన్ 3 ప్రభాతవార్త :**
మేరు ఆత్మ గౌరవ భవన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని కోరుతూ మేరు ఆత్మ గౌరవ భవన ట్రస్ట్ చైర్మన్ కొవ్వూరు భాస్కర్‌రావు ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం మంగళవారం టిపిపిసి అధ్యక్షులు,ఎమ్మెల్సీ బి.మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.మేరు ఆత్మ గౌరవ భవనం కోసం ఉప్పల్ భగాయత్‌లో కేటాయించిన ఒక ఎకరం స్థలంలో మేరు సామాజిక, ఆర్థిక,విద్య, యువత, మహిళల ఉపాధి శిక్షణ నైపుణ్యానికి విలసిల్లే మేరు ఆత్మ గౌరవ భవన నిర్మాణానికి నిధులు కేటాయింపు విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసు కెళ్లాలని వారు టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో మేరు సంఘం ట్రస్ట్ చైర్మన్ పొడిశెట్టి నర్సింగరావు,కాంగ్రెస్ నాయకులు,మేరు సంఘం రాష్ట్ర నాయకులు కె.వెంకటేష్,దీకొండ నర్సింగరావు,టి.వెంకటేశ్వరరావు,ఎస్.బి.సంగే వార్,దీకొండ శ్రీనివాస్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

### విద్యార్థినికి బ్రహ్మప్ప గారి దామోదర్ రావు ప్రోత్సాహం



శ్రీలతకు నగదు పురస్కారం అందజేసిన దామోదర్ రావు

**కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 3, ప్రభాతవార్త**
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తెలంగాణలో ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలని ఉద్దేశంతో తెలంగాణ ఉద్యమకారుడు, కూక్కట్‌పల్లికి చెందిన బ్రహ్మప్ప గారి దామోదర్ రావు కొంతమంది విద్యార్థులకు నగదు ప్రోత్సాహన్ని అందజేశారు. కూకట్‌పల్లి ఏడీఆర్ సెంటర్ వద్ద ప్రైవేట్‌గా పని చేస్తూ గ్రూప్స్ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న శ్రీలతకు బుధవారం నగదు పురస్కారం అందజేసి ప్రోత్సహించారు. భవిష్యత్తులో చదువు విషయంలో ఎలాంటి అవసరం ఉన్న తనను సంప్రదించాలని ఆమెకు తెలిపారు. బంగారు భవిష్యత్తు ద్వారా బంగారు తెలంగాణను రూపుదిద్దుకోవడంలో యువతరందే కీలక పాత్ర ఉంటుందని ఆయన తెలిపారు. శ్రీలత భవిష్యత్తులో మంచి ఉన్నత స్థానాలకు చేరాలని దామోదర్ రావు ఆకాంక్షించారు.

## బిజెపితోనే అభివృద్ధి సాధ్యం

**: మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ**




**చార్మినార్,జూన్ 3 ప్రభాతవార్త :** బిజెపి జాతీయ కార్యనిర్వాహక ప్రధాన కార్యదర్శిగా నియమితులైన నాగేంద్ర త్రిపాఠీని కలిసి చార్మినార్ నియోజక వర్గానికి చెందిన రాష్ట్ర బిజెపి మాజీ మైనార్టీ మోర్చ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ జ్ఞాపికను అందజేసి అభినంధించారు.ఈ సందర్భంగా మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ మాట్లాడుతూ బిజెపితోనేఅభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.

## ఎస్‌బిఐ ఏటిఎం వద్ద రూ. 10వేల మోసం

**జూబ్లీహిల్స్, జూన్ 3, ప్రభాతవార్తః**
ఫోన్ పే ద్వారా డబ్బులు బదిలీ చేస్తానని నమ్మించి ఎస్‌బిఐ ఏటిఎం వద్ద ఒక అగంతకుడు రూ. 10వేలు కాజేసిన సంఘటన ఫిల్మ్‌నగర్ ఠాణా పరిధిలో చోటుచేసుకొంది. ఫిల్మ్‌నగర్ పోలీసుల కథనం ప్రకారం.. టోలిచౌకి పారామౌంట్ కాలనీకి చెందిన మహమ్మద్ అబ్దుల్లా ఇర్ఫాన్ షేక్‌పేట నాలా వద్ద ఉన్న ఎస్‌బిఐ ఏటిఎం వద్దకు వెళ్లాడు. తనకు నగదు అత్యావసరమని, ఫోన్‌పే చేస్తానంటూ నమ్మించి రూ. 10వేలు తీసుకున్నాడు. నకిలీ ఫోన్ పే స్క్రీన్‌షీట్ చూపించి అక్కడి నుంచి ఉడాయించాడు. డబ్బులు తన ఖాతాకు రాకపోవడంతో అనుమానం వచ్చిన అతను అగంతకుడి కోసం వెదకగా కనిపించలేదు. దీంతో బాధితుడు ఫిల్మ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## భార్యపై అనుమానంతో కత్తితో దాడి

**జూబ్లీహిల్స్, జూన్ 3, ప్రభాతవార్తః**
భార్యపై అనుమానంతో భర్త కత్తితో దాడి చేసిన సంఘటన ఫిల్మ్‌నగర్ ఠాణాలో చోటుచేసుకొంది. ఫిల్మ్‌నగర్ పోలీసుల కథనం ప్రకారం.. ఫిల్మ్‌నగర్ వినాయకనగర్‌లో నివసించే పల్లపు గణేష్(27) భార్యను అనుమానంతో వేధించడంతోపాటు మద్యం సేవించి వచ్చి నిత్యం ఇబ్బందులకు గురిచేసేవాడు. మద్యం మత్తులో ఇంటికి వచ్చిన అతను భార్యతో గొడవకు దిగి ఇంట్లోని కూరగాయల కత్తితో దాడికి పాల్పడ్డాడు. దీంతో ఆమె కంటి పక్కన గాయలయ్యాయి. ఆసుపత్రికి వెళ్లిన ఆమెకు వైద్యులు అయిదు కుట్లు వేశారు. భార్య ఫిర్యాదుతో గణేష్‌పై ఫిల్మ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నడిరోడ్డుపై యువకుడి దారుణ హత్య

**జూబ్లీహిల్స్, జూన్ 3, ప్రభాతవార్తః**
బోరబండలో నడిరోడ్డుపై ఒక యువకుడిని దారుణహత్య చేశారు. బోరబండ పోలీసుల కథనం ప్రకారం.. కర్ణాటకకు చెందిన షాహిద్(35) బోరబండ భరత్‌నగర్‌లో నివసిస్తాడు. భవన నిర్మాణానికి సంబంధించిన పనులు చేస్తుంటాడు. బోరబండ సైట్ 3లోని హైటెక్ హోటల్ సమీపంలో లేబర్ అడ్డా వద్ద షాహిద్ బుధవారం సాయంత్రం నిలబడి ఉండగా బైకుపై వచ్చిన ముగ్గురు అగంతకులు ఒక్కసారిగా కర్రలతో దాడికి పాల్పడ్డారు. తీవ్ర రక్తస్రావంతో అతను అక్కడికక్కడే కుప్పకూలి మృతిచెందాడు. షాహిద్ హత్యకు ప్రేమ వ్యవహారం కారణమా..? లేక ఆర్థిక లావాదేవీలు కారణమా అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. హత్య సమాచారం అందుకున్న బోరబండ పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకొని సమాచారం సేకరించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

**కంటోన్మెంట్,జూన్ 3 ప్రభాతవార్త:**
ఆర్టీసీ బస్ డ్రైవర్ నిర్లక్ష్యం తో ఓ ద్విచక్రవాహన దారుడిపై బస్ కింద బైక్ పడి ఇరుక్కు పోయిన సంఘటన మారేడ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. కార్ఖాన ప్రాంతానికి చెందిన శివా అనే వ్యక్తి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా ఆర్టీసీ ఎలక్ట్రికల్ బస్సు జెబిఎస్ సమీపంలోని పికెట్ గార్డెన్ చౌరస్తాలో యూటర్న్ చేస్తుండగా శివ బైక్ బస్ చక్రాల కింద పడి ఇరుక్కున్నాడు. అక్కడే విధు లు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని క్రైన్ సహాయంతో బస్ కింద ఉన్న ద్విచక్రవాహనాన్ని,శివను బయటకు తీశారు. స్వల్ప గాయాలపాలైన వాహన దారుడిని ఆసుపత్రికి తరలించారు. బస్ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ హాని జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈ కేసును మారేడ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ నోముల వెంకటేశ్ దర్యాప్తు చేస్తున్నారు.

## ఎన్ఐఆర్‌డి క్యాంపస్‌లో విషాదం..

**-భవనంపై నుండి పడి ప్రమాదవశాత్తు రిసెర్చ్ ఆఫీసర్ మృతి**

**అత్తాపూర్ జూన్3,ప్రభాతవార్త :**
పరిశోధనా సంస్థ ఎన్ఐఆర్‌డి క్యాంపస్‌లో ప్రమాదవశాత్తు ఆఫీసర్ భవనం రెండో అంతస్తు నుంచి జారిపడ్డి మృతి చెందిన ఘటన రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన బాలాజీ (51)ను వెంటనే ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బాలాజీ మృతి చెందాడు.మృతుడు జార్ఖండ్‌కు చెందిన రిసెర్చ్ ఆఫీసర్‌గా గుర్తించారు.ఘటనతో ఎన్ఐఆర్‌డి క్యాంపస్‌లో విషాద ఛాయలు అలుముకున్నా యి.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

## కాంగ్రెస్‌కు ప్రజలే గుణపాఠం చెబుతారు

**చిన్నకోడూరు, జూన్ 3, ప్రభాతవార్త :** మాజీ మంత్రి, ఎమ్మెల్యే, బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ తన్నీరు హరీష్‌రావుకు ప్రజలలో పెరుగుతున్న ప్రజా అభిమానాన్ని చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని అడ్డుపెట్టుకొని అభిమానంతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను నిర్దాక్షిణ్యంగా తీసివేయడం కాంగ్రెస్ అహంకారానికి నిదర్శనమని బిఆర్ఎస్ నాయకులు జంగిటి శ్రీనివాస్‌ముదిరాజ్, పిన్నింటి అబ్బిరెడ్డి మండిపడ్డారు. చిన్నకోడూరులో బుధవారం వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని అడ్డుపెట్టుకుని బిఆర్ఎస్ పార్టీ, మాజీ మంత్రి హరీష్‌రావుపై అనేక దుశ్చర్యలకు పాల్పడుతుందన్నారు. ప్రజల గుండెల్లో హరీష్‌రావుకు ఉన్న అభిమానాన్ని కాంగ్రెస్ అహంకారం చెరపివేయలేదన్నారు.కాంగ్రెస్ పార్టీకి సమయం వచ్చినప్పుడు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో పార్టీ నాయకులు పానుగంటి రమేష్, రాచకొండ బిక్షపతి, బంక పోచయ్య, పెసరి భాస్కర్ పాల్గొన్నారు.

## సముద్రాలలో బడిబాట'



బడిబాటలో మాట్లాడుతున్న ఉమాదేవి

**హుస్నాబాద్ రూరల్/ కోహెడ, జూన్ 3, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, ఆధునిక సౌకర్యాలు ఉన్నాయని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి అన్నారు. బుధవారం కోహెడ మండలం సముద్రాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'బడిబాట' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, నోట్‌బుక్స్, మధ్యాహ్న భోజనం, డిజిటల్ తరగతులు, ఇంగ్లీష్ మీడియం విద్య, బాలికలకు సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ వంటి అనేక సౌకర్యాలు అందిస్తున్నామని, విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. అలాగే నిరంతర సమగ్ర మూల్యాంకనం (సిసిఈ), డిజిటల్ బోధన, గ్రంథాలయం, క్రీడా సౌకర్యాలు, ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ వంటి కార్యక్రమాల ద్వారా విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పేరాల సాయికుమార్, విజయలక్ష్మి, దేవేందర్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇటిక్యాలలో మొబైల్ ఎక్స్-రే క్యాంపు



ఇటిక్యాలలో మొబైల్ క్యాంపు ద్వారా ఎక్స్-రే తీస్తున్న దృశ్యం

**జగదేవ్‌పూర్, జూన్ 3 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని ఇటిక్యాల గ్రామంలో బుధవారం టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా మొబైల్ ఎక్స్-రే క్యాంపును జగదేవ్‌పూర్ పిహెచ్‌సి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని ప్రజలకు ఎవరికైనా దగ్గు, దమ్ము ఉండి ఆకలి లేనివారు, బరువు తగ్గుతున్న వారు, షుగర్ మందులు వాడుతున్న వారు, దీర్ఘకాళిక వ్యాధులు ఉన్నవారికి చెస్ట్ ఎక్స్-రే మొబైల్ క్యాంపు ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నర్సోల్ల దీన రాజలింగం మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొప్ప కార్యక్రమాన్ని పేదలు సద్వినియోగం చేసుకొని ఉచిత చెస్ట్ ఎక్స్-రేలను తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో 70 మందికిపైగా ఎక్స్-రేలు తీసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రేఖ, పిహెచ్‌సి ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ సంజన, చేర్యాల టిబి యూనిట్ సూపర్వైజర్ వలియొద్దీన్, ఎక్స్-రే టెక్నీషియన్ ప్రశాంత్, హెల్త్ అసిస్టెంట్ జితేందర్‌రెడ్డి, ఏఎన్ఎం పరంజ్యోతి, ఆశా కార్యకర్తలు రాణి, రేణుక, కవిత, మహేశ్వరి, సంధ్య, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీఅన్నపూర్ణ విశ్వేశ్వరాలయంలో పంచాక్షరి జప మంత్రం



పంచాక్షరి జప మంత్రం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

**గజ్వేల్ టౌన్, జూన్ 3 (ప్రభాతవార్త):** పట్టణంలోని శ్రీఅన్నపూర్ణ విశ్వేశ్వరాలయంలో జగ్గయ్యగారి శ్రీనివాస్‌గుప్త ఆధ్వర్యంలో 13 రోజుల పాటు నిర్వహించే పంచాక్షరి జప మంత్రం ఘనంగా కొనసాగుతుంది. ఇందులో భాగంగా బుధవారం మూడవ రోజుకు చేరుకోగా భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని రెండు గంటల పాటు పంచాక్షరి జప మంత్రాన్ని జపించారు. అలాగే శ్రీఅన్నపూర్ణ విశ్వేశ్వరస్వామికి పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## జనసేనలో చేరిన కమ్మరి శ్రీనివాస్

**గజ్వేల్ టౌన్, జూన్ 3 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణానికి చెందిన బిజెపి నేత, టెలికాం బోర్డు సభ్యుడు కమ్మరి శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణనసమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కమ్మరి శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యక్తిగత కారణాల వల్ల బిజెపి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి జనసేన పార్టీలో చేరడం జరిగిందన్నారు. పవన్‌కళ్యాణ్‌తో జరిగిన భేటీలో తెలంగాణలో జనసేన పార్టీ విస్తరణ, సంస్థాగత బలోపేతంపై చర్చించినట్లు వెల్లడించారు. గజ్వేల్ నియోజకవర్గంతో పాటు సిద్దిపేట జిల్లాలో జనసేన పార్టీని గ్రామస్థాయి వరకు తీసుకెళ్లాలని పవన్‌కళ్యాణ్ సూచించినట్లు శ్రీనివాస్ తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలోనూ జనసేన పార్టీ పోటీచేసే అవకాశాలు ఉన్నాయని, పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చినట్లు చెప్పారు.



జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్‌తో కమ్మరి శ్రీనివాస్

# మోరీపై అక్రమ స్లాబ్ తొలగించాలంటూ బాధితుడి ఆందోళన

**హుస్నాబాద్ రూరల్, జూన్ 3, ప్రభాతవార్త**

హుస్నాబాద్ పట్టణంలోని 18వ వార్డులో మురుగు కాలువపై అక్రమంగా స్లాబ్ నిర్మించడంతో నాలుగేళ్లుగా ఇబ్బందులు పడుతున్నామంటూ బాధితుడు మున్సిపల్ కార్యాలయంలో ఆందోళనకు దిగాడు. వివరాల్లోకి వెళితే.. ఇంటి ముందు ఉన్న మురుగు కాలువపై పక్కింటి వ్యక్తి 30 అడుగుల మేర స్లాబ్ వేసి నీటి ప్రవాహానికి అడ్డంకి కల్పించాడని, దీంతో మురుగు నీరు నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లడంతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నామని చెప్పాడు. ఈ విషయంలో పలుమార్లు స్లాబ్ తొలగించి మురుగు కాలువను శుభ్రం చేయాలని కోరినా, సంబంధిత వ్యక్తి తనపై దాడికి పాల్పడటమే కాకుండా చంపుతామని బెదిరిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లినా ఎస్ఐ స్పందించడం లేదని, అలాగే మున్సిపల్ అధికారులు, పోలీసులు కలిపి రూ.1 లక్ష లంచం తీసుకుని ఎదుటి వ్యక్తికి సహకరిస్తున్నారని అన్నారు. ఈ విషయంపై న్యాయం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త దండి కొమురయ్యను ఆశ్రయించగా, ఆయన సంబంధిత వ్యక్తిని పిలిపించారని, అయితే అక్కడే తనపై ఐదుగురు వ్యక్తులు దాడిచేయడంతోపాటు చంపుతామని బెదిరించినప్పటికీ, తనకు న్యాయం చేయాల్సిన వారు పరోక్షంగా దాడికి పాల్పడిన వారికే మద్దతుగా నిలిచారని వాపోయారు. సెట్‌బ్యాక్ లేకుండా మురుగు కాలువపై నిర్మించిన అక్రమ స్లాబ్‌ను తొలగించాలని నాలుగేళ్లుగా మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ప్రజావాణిలోనూ సమస్యను ప్రస్తావించగా కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్ పరిష్కరిస్తానని హామీ ఇచ్చినా అమలు కాలేదని విమర్శించారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు మున్సిపల్ కార్యాలయం నుంచి వెళ్లనని బాధితుడు కమిషనర్ చాంబర్‌లోనే తిష్టవేశాడు. ఈవిషయంలో స్పందించిన కమిషనర్ మోరీపై ఉన్న స్లాబ్ తొలగించేందుకు చర్యలు చేపట్టామని, మోరీ పగలగొట్టే యంత్రం దెబ్బతినడంతో పనులు ఆలస్యమయ్యాయని తెలిపారు. రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో బాధితుడు ఆందోళన విరమించి వెనుదిరిగారు. నాలుగేళ్లగా న్యాయం కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేకపోయిందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి' అని బాధితులు కోరారు.

### రెండు రోజుల్లో పరిష్కారం చేస్తామన్న కమిషనర్ హామీతో ఆందోళన విరమణ



మున్సిపల్ కార్యాలయంలో ఆందోళన వ్యక్తం చేస్తున్న బాదితుడు



పంచాయతీ కార్యదర్శులను సన్మానిస్తున్న సర్పంచ్ మానస

## పంచాయతి కార్యదర్శులకు సన్మానం

**కొండపాక, జూన్ 3, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు చేసిన సేవలే గుర్తింపునిస్తాయని సర్పంచ్ బూర్గుల మానస అన్నారు. కొండపాక మండలం వెలికట్ట గ్రామంలో 5 సంవత్సరాలు పంచాయతీ కార్యదర్శిగా పని చేసి బదిలిపై వెళ్తున్న నర్సింలుకు శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమన్నారు. పనిచేసిన చోట మంచిగా సేవలందించి మంచి పేరు తెచ్చుకుంటే ప్రజలు వారిని ఎప్పటికి గుర్తుంచుకుంటారన్నారు.అదేవిధంగా వెలికట్ట గ్రామానికి నూతన కార్యదర్శిగా వచ్చిన రవికుమార్‌కు శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అమ్ముల పర్శరాములు, పిఎసిఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్, ఎఎంపి డైరెక్టర్ పెరుగు తిరుపతి, వార్డు సభ్యులు దోమ్మాట కావ్య, ఎర్రబోయిన కర్ణాకర్, అమ్ముల భాస్కర్, లింగాల ముత్యంరావు, అంగన్‌వాడి టీచర్లు, వెలుగు సిఎ, కారోబార్ విజయ్‌కుమార్, పంచాయతీ సబ్బంది కొమురయ్య, నాయకులు సంజీవ్, లింగంగౌడ్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

**మర్కుక్, జూన్ 3 (ప్రభాతవార్త):** మండలకేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని బుధవారం ఆపార్టీ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి రామచంద్రం, మాజీ ఎంపిపి పాండుగౌడ్, మాజీ వైస్ ఎంపిపి బాల్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పూర్వ వైభవం కోసం రాబోయే ఎన్నికల్లో మరోసారి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ను ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు కష్టపడి పనిచేయాలనే ఉద్దేశ్యంతోనే పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు తుమ్మల కనకయ్య, బిఆర్ఎస్ బిసిసెల్ మండల అధ్యక్షుడు మేకల కనకయ్య, స్థానిక సర్పంచ్ రాణి మల్లేశం, ఉపసర్పంచ్ సాయిని మహేష్, మాజీ సర్పంచ్ భాస్కర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కార్యకర్తలకు ఆర్థిక సహాయం

**గజ్వేల్, జూన్ 3 (ప్రభాతవార్త):** ఇటీవలి కాలంలో కుటుంబ పెద్దలను కోల్పోయిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఇతర మిత్రుల సహకారంతో బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణశర్మల సమక్షంలో ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు, అనారోగ్య సమస్యలతో మరణించిన కార్యకర్తల పిల్లల పేరు మీద పోస్టాఫీసులో లక్ష రూపాయల చొప్పున డిపాజిట్ చేసి అట్టి పత్రాలను ఆయా కుటుంబాలకు అందజేసినట్లు తెలిపారు. కార్యకర్తల కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం మాజీ అధ్యక్షుడు దేవి రవీందర్, మున్సిపల్ చైర్మన్ గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్మన్ పద్మాబాయి నర్సింగరావు, మర్కుక్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, మండల అధ్యక్షుడు బెండె మధు, కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి, మాజీ ఎంపిపి పాండుగౌడ్, మాజీ జెడ్‌పిటిసి మల్లేశం, నాయకులు చంద్రమోహన్‌రెడ్డి, రవీందర్‌రావు, మద్దూరి శ్రీనివాస్‌రెడ్డి, యాదవరెడ్డి, ఊడెం కృష్ణారెడ్డి, ఉపేందర్‌రెడ్డి, గుండా రంగారెడ్డి, మాజీ జెడ్‌పిటిసి రామచంద్రం, కవిత, బాల్‌రెడ్డి, మద్ది రాజిరెడ్డి, వెంకటేష్‌గౌడ్, కృష్ణగౌడ్, గొడుగు స్వామి, మేకల కనకయ్య, రమేష్‌గౌడ్, దామరకుంట కృష్ణ, ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఎంపివో యాదిగిరిని సన్మానిస్తున్న దృశ్యం

## నూతన ఎంపివో యాదగిరి బాధ్యతలు స్వీకరణ

**మొగుడంపల్లి, జూన్ 3 ప్రభాతవార్త :** ఎంపివోగా యాదగిరి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు విధులు నిర్వర్తించిన ఎంపిఓ సంజయ్ కుమార్ మోమీన్‌పేట్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సత్వరమే ప్రజలకు అందేలా కృషిచేస్తానన్నారు. పంచాయతీ కార్యదర్శులు కార్యా లయ సిబ్బంది, నూతన ఎంపివో యాదగిరిని సన్మానించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ గూడెం శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, ఈజిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

**జిన్నారం, జూన్ 3 ప్రభాతవార్త :** పాతికేళ్ల తర్వాత బాల్య స్నేహితులు, చదువు చెప్పిన గురువులను ఒకేచోట కలుసుకున్న పూర్వ విద్యార్థుల ఆనందానికి అవధులు లేకపోయాయి. చిన్ననాటి మధురజ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, గురువు ల ఆశీస్సులు పొందుతూ జిన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2000-2001 విద్యాసంవత్సరం విద్యార్థులు నిర్వహించిన సిల్వర్ జూబ్లీ వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. మాధారం శివారులోని ఫంక్షన్‌హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమం ఆప్యాయత, అనుబంధాలకు ప్రతీక గా నిలిచింది. ఈసందర్భంగా తమ జీవితాలకు బాటలు వేసిన గురువులు గణితశాస్త్ర ఉపాధ్యాయులు అనంతరెడ్డి, ఆంగ్ల ఉపాధ్యాయులు యాదగిరి, కృష్ణారెడ్డి, సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు బిక్షపతి, తెలుగు ఉపాధ్యాయులు శర్మలను పూర్వ విద్యార్థులు శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేసి ఘనంగా సన్మానించారు.

## 11వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**నర్సాపూర్, జూన్ 3, ప్రభాతవార్త :** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో బుధవారం పలు అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ రాజుయాదవ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 11వ వార్డు అభివృద్ధికి సహకరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్, కౌన్సిలర్లు నిరంజన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న లక్ష్మీ మ్రాజుయాదవ్

## నేటి నుంచి గ్రామ సభలు : ఎంపిడివో

**కొమురవెల్లి, జూన్ 3, ప్రభాతవార్త :** ఈ నెల 4 నుంచి 10వ తేదీ వరకు మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీలలో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని ఎంపిడివో లక్ష్మప్ప బుధవారం తెలిపారు. ఈనెల 4న గురువన్నపేట, పోసాన్‌పల్లి, ఐనాపూర్, 6న మర్రిముచ్చాల, రాంసాగర్, లెనిన్‌నగర్, 8న గౌరాయపల్లి, కిష్టంపేట, కొమురవెల్లి, 10న రసూలాబాద్, తపాస్‌పల్లి గ్రామాల్లో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామ సభల్లో రైతుల సంక్షేమం, పంటల వైవిధ్యీకరణ, సాగునీటి వినియోగం, వ్యవసాయ పథకాల అమలు, భూసార పరిరక్షణ అలాగే సుస్థిర వ్యవసాయ పద్ధతులపై చర్చించడం జరుగుతుందన్నారు. రైతులకు ప్రభుత్వ పథకలపై అవగాహన కల్పించడం, వ్యవసాయ అభివృద్ధికి అవసరమైన సూచనలు అందించడం జరుగుతుందన్నారు. గ్రామ సభలలో రైతులు, ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## క్యాన్సర్‌పై అవగాహన సదస్సులు

**సిద్దిపేట అర్బన్, జూన్ 3, ప్రభాతవార్త :** క్యాన్సర్ వ్యాధికి మనోధైర్యాన్ని మించిన వైద్యం మరొకటి లేదని సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి ఆంకాలజీ నిపుణుడు డాక్టర్ రామకృష్ణప్రసాద్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆయన బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. యశోద ఆసుపత్రిలో రేడియేషన్ ఆంకాలజీ విభాగంలో హైపర్ సైట్ సాంకేతికత ద్వారా క్యాన్సర్ చికిత్స అందిస్తున్నామని తెలిపారు. ఈ టెక్నాలజీ ద్వారా క్యాన్సర్ కణాలు ఉన్న ప్రాంతానికి రేడియేషన్ అందించడంతో మిగతా శరీర భాగాలపై దుష్ప్రభావాలు చాలా తక్కువగా ఉంటాయని వివరించారు. హైపర్‌సైట్ మిషన్ ఇండియాలో ఎక్కడ లేదని ఒక్క సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలోనే ఉందని ఈ ఆధునిక వైద్య సదుపాయాన్ని సిద్దిపేటతోపాటు పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. వ్యాధిని ప్రారంభదశలో గుర్తిస్తే పూర్తిగా నయంచేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. సమావేశంలో యశోద ఆసుపత్రి ప్రతినిధి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**హుస్నాబాద్ టౌన్, జూన్ 3, ప్రభాతవార్త :** ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ మాలపల్లి గ్రామ అధ్యక్షుడు బత్తుల మల్లికార్జున్ అన్నారు. బుధవారం మాలపల్లిలో సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. వైద్య ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తూ ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు వెన్న ఎల్లయ్య, దండి విద్యాసాగర్, సొల్లు రవీందర్‌లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ స్పోర్ట్స్ ఇన్‌చార్జ్ వెన్న రాజు, ఉపసర్పంచ్ బత్తుల శ్రీనివాస్, సొల్లు రామస్వామి, బత్తుల హనుమంతు, సొల్లు రజనీకాంత్, గుండాల ప్రశాంత్, వెన్న సారయ్య, సొల్లు సాయిలు, గీకురు పరశురాములు ఉన్నారు.

### కెప్టెన్ చౌడుతండా గ్రామ పంచాయతీలో...

**అక్కన్నపేట, జూన్ 3, ప్రభాతవార్త:** సిఎం సహాయనిధి పేదలకు వరంగా నిలుస్తోందని కెప్టెన్ చౌడుతండా గ్రామపంచాయతీ సర్పంచ్ స్వరూప్ రాజునాయక్ అన్నారు. మంగళవారం కెప్టెన్ చౌడుతండా గ్రామపంచాయతీ పరిధిలోని ధారావత్ లింగయ్య (పాండ్యా)కు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.30 వేల ఆర్థిక సహాయం మంజూరైంది. ఈ సందర్భంగా చెక్కును లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్వరూప్ రాజునాయక్ మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో అండగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై ఖండన

**అక్కన్నపేట, జూన్ 3, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం, ఉద్యమంపై ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను అక్కన్నపేట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగపెల్లి ఐలయ్య తీవ్రంగా ఖండించారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఎవరి దయాదాక్షిణ్యాలతోనో లేదా రాజకీయ ఒప్పందాలతోనో ఏర్పడలేదని, లక్షలాది మంది ప్రజల పోరాటాలు, వేలాది మంది అమరవీరుల త్యాగాల ఫలితంగానే రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. మా భూములు మావి, మా నీళ్లు మావి, మా పాలన మాది అనే నినాదంతో తెలంగాణ ప్రజలు దశాబ్దాలపాటు ఉద్యమం చేశారని, రైతులు, విద్యార్థులు, మహిళలు, కార్మికులు, ఉద్యోగులు రాష్ట్ర సాధన కోసం తమ జీవితాలను పణంగా పెట్టి పోరాడారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ చరిత్రను, అమరవీరుల త్యాగాలను తక్కువ చేసి మాట్లాడటం తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసే చర్య అని అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉద్యమ స్పూర్తిని గుర్తుచేసుకోవాల్సిన సమయంలో ఇటువంటి వ్యాఖ్యలు చేయడం బాధాకరమని పేర్కొన్నారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల కుటుంబాలకు, ఉద్యమకారులకు ప్రతి ఒక్కరూ గౌరవం ఇవ్వాలని కోరిన ఐలయ్య, తెలంగాణ ఉద్యమ చరిత్రను తెలుసుకుని మాట్లాడాలని పవన్‌కళ్యాణ్‌కు సూచించారు.

## వరికొయ్యలు కాల్చడంతో పామ్‌ఆయిల్ మొక్కలు ధ్వంసం

**కొండపాక, జూన్ 3, ప్రభాతవార్త :** వరి కొయ్యలు కాల్చడంతో పామ్‌ఆయిల్ మొక్కలు, కొబ్బరిమొక్కలు కాలిపోయి ధ్వంసమైన సంఘటన తిమ్మారెడ్డిపల్లిలో బుధవారం చోటుచేసుకుంది. రైతు కూరెళ్ల గోవర్ధన్‌రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం.... నాలుగు సంవత్సరాల క్రితం తనభూమిలో కొంత పామ్‌ఆయిల్ తోటను, మూడు సంవత్సరాల క్రితం ఇంపోర్టు చేసుకున్న కొబ్బరి మొక్కలను నాటాడు. ఈ క్రమంలో రైతులు వరి కొయ్యలు కాల్చడంతో మంటలు వ్యాపించి తోటలోని 10 పామ్‌ఆయిల్ మొక్కలు, 20కిపైగా కొబ్బరి మొక్కలు కాలిపోయాయని అతడు అవేదన వ్యక్తం చేశాడు. సమయానికి తోటలో పనిచేసేవారు అక్కడే ఉండటంవల్ల మంటలను అర్పి పెద్ద నష్టం జరగకుండా కాపాడినట్లు అతడు వివరించారు. ఈ సందర్భంగా అతడు మాట్లాడుతూ తాను తన పక్కనున్న రైతులకు నెల రోజుల క్రితం నుండి వరి కొయ్యలు కాల్చవద్దని చెప్పిన వినకుండా, వరి కొయ్యలు కాల్చడంతో మంటల వేడిని తట్టుకోలేక పామ్‌ఆయిల్ మొక్కలు, కొబ్బరి మొక్కలు మాడిపోయి నష్టం జరిగిందని వాపోయాడు, రైతులు వరి కొయ్యలను కాల్చకూడదని అయన సూచించారు. వరి కొయ్యలు కాల్చడంవల్ల భూమిలో ఉండె ఎన్నో రకాల సూక్ష్మజీవులు, చనిపోతాయన్నారు. అంతేకాకుండా భూమి సారవంతంగా మారడానికి సహాయపడే సూక్ష్మజీవులు కూడా చనిపోవడంతో సరైన పంటలు పండక రైతులు నష్టపోతారని అయన అన్నారు. ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకొని గ్రామాల్లోని రైతులకు అవగహన కల్పించాలని అయన కోరారు.

# డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టండి

### -కమిషనర్ రమేష్‌రెడ్డిని కోరిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరు, జూన్ 3, ప్రభాతవార్త:**

పేదల సొంతింటి కలను సాకారం చేయాలన్న లక్ష్యంతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కొల్లూరు, ఉస్మాన్‌నగర్, నాగులపల్లి ప్రాంతాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి కేటాయించడం జరిగిందని, కొంతకాలంగా అసాంఘిక శక్తులకు, మత్తు పదార్థాలకు కేంద్రాలుగా తయారవుతున్నాయని, వెంటనే చర్యలు చేపట్టడంతో పాటు మత్తు పదార్థాల వినియోగం వల్ల వచ్చే అనర్థాలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డికి పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం గచ్చిబౌలిలోని సిపి కార్యాలయంలో కమిషనర్ రమేష్‌రెడ్డిని కలిసి వివిధ అంశాలపై చర్చించారు. ప్రధానంగా నియోజకవర్గ పరిధిలోని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోగల డివిజన్లలో కొంతకాలంగా మత్తు పదార్థాల వినియోగం, విక్రయాలు పెద్ద ఎత్తున కొనసాగుతున్నయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా యువతతో పాటు విద్యార్థులు, పేద, మధ్యతరగతి ప్రజలు మత్తు పదార్థాలకు బానిసై, అనారోగ్యానికి గురై ఆర్థికంగా చితికిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో అత్యధికశాతం పేదలు జీవనం కొనసాగిస్తున్నారని, మత్తు పదార్థాల వినియోగం మూలంగా కుటుంబాలు రోడ్డున పడటంతో శాంతిభద్రతలు అదుపు తప్పుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశంలో వెంటనే చర్యలు చేపట్టకపోతే తీవ్ర పరిణామాలు ఉత్పన్నమయ్యే పరిస్థితి ఏర్పడబోతున్నాయని సిపి దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన సిపి రమేష్‌రెడ్డి త్వరలో సమన్వయ కమిటీలు ఏర్పాటు చేయడంతో పాటు డ్రగ్స్ వాడకం మూలంగా ఎదురయ్యే పరిణామాలను ప్రజలకు స్వయంగా వివరించడం జరుగుతుందని తెలిపారు. నిరంతరం నిఘా పెట్టడం తో పాటు దుష్పరిణామాలపై వివిధ మాధ్యమాల ద్వారా అవగాహన కల్పిస్తామని తెలిపారు.



సైబరాబాద్ పోలీసు కమిషనర్ కు వినతి పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

### 'పది'లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు నగదు అందజేత

**మర్కుక్, జూన్ 3 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన 18 మంది విద్యార్థినులకు ఒక్కొక్కరికి రూ.3వేల చొప్పున రూ.54వేల నగదును బుధవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే పేద విద్యార్థులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఉన్నత చదువుల కోసం సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పాండుగౌడ్, మాజీ జెడ్‌పిటిసి రామచంద్రం, మాజీ వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, బిఆర్ఎస్ బిసిసెల్ మండల అధ్యక్షుడు మేకల కనకయ్య, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు తుమ్మల కనకయ్య, స్థానిక సర్పంచ్ రాణి మల్లేశం, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు అజయ్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT & SESSIONS JUDGE AT SANGAREDDY
I.A.No. 5 OF 2025
IN
A.S.SR.No. 5234 of 2025

Between:
Vijayalaxmi and another ...Petitioners/Appellants
AND
Vadla Shivaiah and others ...Respondents/Respondents

NOTICE

To
1. 2. Vadla Krishna @ Kondo Krishna, S/o. Late Gouraiah, Aged about: 68 years Occ: Retired Govt. Employee, R/o: Lakdaram Village, Patancheru Mandal, Sangareddy District.
2. Vadla Anuradha, D/o: Late Vadla Murali, Aged about: 30 years, Occ: Household, R/o: Lakdaram Village, Patancheru Mandal, Sangareddy District.
...Respondents No. 14 and 17

Whereas, the plaintiff filed the above suit for Declaration recovery of possession and Rectification of entire in the Revenue Records in respect of suit schedule property before the Hon'ble Principal District & Sessions Judge at Sangareddy against you and others, said case is now stands posted on 11-06-2026 for your appearance.

Hence, you are hereby informed to appear before this Hon'ble Court on 11-06-2026 at 10.30 a.m., either in person or through counsel, failing which, the matter will be decided ex-parte as per law.

(By order of the Court)
(K.N. BHASKAR)
Advocate,
Office: #5-8-134/8/7 Near St. Anthony High School, Chanakyapuri Colony, Shanthinagar, Sangareddy
Cell: 8341856443

## బాసర త్రిబుల్ ఐటిలో సీటు పొందిన విద్యార్థినికి సన్మానం

**న్యాల్‌కల్, జూన్ 3, ప్రభాతవార్త:**

బాసర త్రిబుల్ ఐటిలో సీటు పొందిన మండల పరిధిలోని హద్నూర్ గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థిని తరుణ్యను బుధవారం గ్రామంలోని పంచాయతీ కార్యాలయంవద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంచాయతీ పాలకవర్గంతో కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు తరుణ్యను ఆదర్శంగా తీసుకుని ఉన్నతవిద్యను అందుకునేలా పట్టుదలతో ఇష్టంతో కష్టపడుతూ విద్యను అందుకోవాలని సర్పంచ్ ఎంఆర్ ప్రవీణ్‌కుమార్ సూచించారు. క్రమశిక్షణ ఉంటే ఉన్నత చదువులు చదుకోవడం కష్టం కాదని సర్పంచ్ గుర్తుచేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మాజీసర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసి సభ్యులు, వార్డు సభ్యులు, యువజన సంఘాల నాయకులు, గ్రామస్థులు పెద్దసంఖ్యలో పాల్గొని విద్యార్థిని తరుణ్యను ప్రత్యేకంగా అభినందించారు.

## బోరంచలో 95 లక్షలతో నీటి శుద్ధి కేంద్రం

**-ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ సంజీవరెడ్డి**




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**మనూర్, జూన్ 3, ప్రభాతవార్త:**

నియోజకవర్గ ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీటిని అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. మండల పరిధిలోని బోరంచ గ్రామానికి 95 లక్షల రూపాయలతో చేపట్టనున్న 4 ఎంఎల్‌డి నీటి శుద్ధి కేంద్రం పునరుద్ధరణ పనులకు ఎమ్మెల్యే సంజీవరెడ్డి బుధవారం పూజాకార్యక్రమాలు నిర్వహించి పనులనిర్మాణానికి శంకుస్థాపనలుచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ పనులను నాణ్యతగా నిర్ణీత సమయంలో పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పట్లోళ్ల లోకేష్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజిరెడ్డి, సర్పంచ్‌లు దిగంబర్‌రెడ్డి, సిద్దరెడ్డి, బీరప్ప, సంజీవ్, శివాజీపాటిల్, కరీం, రాజు, అఖిలేష్‌రెడ్డి, వెంకటేశం, మల్లయ్య, మతిన్, నర్సింలు, ఆనంద్, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

**అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే...**

మండలపరిధిలోని బోరంచ గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ గ్రామీణప్రాంతాల్లోని గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల ఆరోగ్యం, పౌష్టికాహారం అందించడంలో అంగన్‌వాడీ కేంద్రాల పాత్ర ఎంతో కీలకమైందని గుర్తుచేశారు. పూర్వ ప్రాథమిక విద్యను అందించేందుకు అన్నిహంగులతో పునరుద్ధరించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నాయకులు పట్లోళ్ల లోకేష్‌రెడ్డి, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు భోజిరెడ్డి, సర్పంచులు దిగంబర్‌రెడ్డి, సిద్దరెడ్డి, బీరప్ప, సంజీవ్, శివాజీపాటిల్, కరీం, రాజు, అఖిలేష్‌రెడ్డి, వెంకటేశం, మల్లయ్య, మతిన్, నర్సింలు, ఆనంద్, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విధినిర్వహణలో రైతుల సహకారం మరువలేనిది

**సిర్గాపూర్, జూన్ 3, ప్రభాతవార్త:**

విధి నిర్వహణలో వాసర్ రైతులు అందించిన సహకారం మరువలేనిదని ఏఈఓ శ్వేత అన్నారు. వాసర్ క్లస్టర్ నుంచి కంగ్టికి శ్వేత బదిలీ అయ్యారు. బదిలీపై వెళుతున్న శ్వేతకు రైతులు శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు.

## నిజాంపేట్ మండలపరిధిలో పెండింగ్ జీతాలు చెల్లించాలి

**నిజాంపేట, జూన్ 3, ప్రభాతవార్త:**

నిజాంపేట్ మండలపరిధిలో వివిధగ్రామాలకు పెండింగ్ జీతాలు చెల్లించాలని, సిఐటియు ఆధ్వర్యంలో సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా సిఐటియు నాయకులు శివరాజ్ మాట్లాడుతూ నిజాంపేట్ మండలం, ఇతర గ్రామపంచాయతీ కార్మికులకు గత మూడు నెలల నుండి జీతాలురాక ఇబ్బందులు పడుతున్నారు. అలాగే సబ్బులు, సర్ఫ్‌లు ఇవ్వడం లేదని అన్నారు. జీతాలు రాకపోవడంతో జూన్ నెల పాఠశాలలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో కార్మికులకు జీతాలురాక, వాళ్ళ పిల్లలకు పుస్తకాలు బట్టలు యూనిఫామ్ ఎలా కొనుక్కోవాలని, ఏం తినాలని ఆందోళన వ్యక్తం చేసారు. ఇప్పటికైనా పెండింగ్‌లో ఉన్న జీతాలను చెల్లించాలని విజ్ఞప్తి చేస్తున్నాం అని సిఐటియు నాయకులు శివరాజ్ అన్నారు.

## 4 రోజులు గ్రామ సభలను నిర్వహించాలి

**-అధికారులతో మండల ప్రత్యేక అధికారి యాదగిరి**



అధికారులకు సూచనలు చేస్తున్న మండల ప్రత్యేక అధికారి యాదగిరి

**న్యాల్‌కల్, జూన్ 3, ప్రభాతవార్త:**

ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 4,6,8,10వ తారీఖులలో నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి యాదగిరి సూచించారు. మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో ఆయా శాఖల అధికారులతో ప్రత్యేక అధికారి ప్రత్యేకంగా సమావేశం అయి గ్రామ సభల నిర్వహణపై దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రభులు, ఇంచార్జి ఎంపిడిఓ షా గుప్తా ఇఫ్షాత్, ఎంపిఓ సౌజన్య, ఏపిఓ రంగారావు, ఏఓ అవినాష్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## కిషన్‌నాయక్ తండాకు రోడ్డెప్పుడో..?

**సిర్గాపూర్, జూన్ 3, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కిషన్ నాయక్ తండాకు బిటి రోడ్డు ఏర్పాటులో జాప్యం ఇంకెన్నాళ్లో అని తండా వాసులు విచారం వ్యక్తం చేస్తున్నారు. తండాకు గత రెండేళ్లుగా నిర్మాణ పనులు కొనసాగుతున్నా రోడ్డు నిర్మాణం పనులు ఇంకెప్పుడు పూర్తవుతాయో అని ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. రాంతీర్థ్ చౌరస్తా నుంచి కిషన్ నాయక్ తండా మీదుగా పొట్పల్లి వరకు గల 7 కిలో మీటర్ల మేర కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న బిటి రోడ్డు నిర్మాణ పనులు ఎక్కడ వేసి గొంగళి అక్కడే అన్న చందంగా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కంకర తేలిన రోడ్డుపై ప్రయాణం భారంగా మారినా పాలకులకు, అధికారులకు రోడ్డు నిర్మాణంపై శ్రద్ధ వహించకపోతుండటం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి బీటీ రోడ్డు పనులు పూర్తయ్యేలా చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన

**సిర్గాపూర్, జూన్ 3, ప్రభాతవార్త:**

ప్రతి ఒక్కరు సైబర్ నేరాలపై అవగాహన పొంది ఉండటం అత్యవసరమని ఎస్సై మహేష్ అన్నారు. బుధవారం ఎస్ఐ మహేష్ ప్రజలకు సైబర్‌నేరాలపై అవగాహనకల్పించారు. ఆన్‌లైన్‌మోసాలు, ఫేక్ లింకులు, ఓటిపి మోసాలు, బ్యాంక్‌ఖాతాలకు సంబంధించిన మోసాలపట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. గుర్తుతెలియని వ్యక్తులకు తమ వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ ఖాతాల సమాచారం, ఓటిపి నంబర్లు పంచుకోవద్దన్నారు. సైబర్‌నేరానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌ను సంప్రతించాలని ఎస్ఐ సూచించారు.

## ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలి



మాట్లాడుతున్న మాధవానందసరస్వతి స్వామి

**పాపన్నపేట, జూన్ 3, ప్రభాతవార్త:**

పాపన్నపేట మండలపరిధిలోగల నాగసానిపల్లిగ్రామంలో శ్రీఉమాకేదారేశ్వర క్షేత్రంలో మాధవందసరస్వతి స్వామి బుధవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. ప్రతి నెల జరిగే పూజా కార్యక్రమంలో స్వామివారు రావడం విశేషం. స్వామివారు మాట్లాడుతూ పరమాత్ముడి నిత్యం పూజించడం వల్ల ప్రతి ఒక్కరిపైన ఆపరమాత్ముడికృప ఉంటుందని అన్నారు. ప్రతి ఇంటిలో నిత్యం పూజలు చేయడం జ్యోతిప్రజ్వలన చేయడంవల్ల మనశ్శాంతిగా ఉంటుందని, అలాగే అందరూ పరమాత్ముడిసేవ చేసుకోవాలని అన్నారు. స్వామివారికి దిమ్మయ్యగారి భూమయ్య దంపతులు పాదపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రాజశేఖర్‌శర్మ, శ్యాంసుందర్‌శర్మ, రామ్‌శర్మ, కృష్ణమూర్తి, నరసింహులుగుప్తా, ఇంద్రసేనారెడ్డి, యాదన్న, భక్తులు పాల్గొన్నారు.

## పార్టీని మరింత బలోపేతం చేయాలి

**-కాంగ్రెస్ నాయకులు ముర్తుజాపూర్ సాల్మన్**

**న్యాల్‌కల్, జూన్ 3, ప్రభాతవార్త:**

జహీరాబాద్ నియోజవర్గంలోని అన్ని గ్రామాల్లో బూత్ కమిటీలను ఏర్పాటు చేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కాంగ్రెస్ నాయకులు ముర్తుజాపూర్ సాల్మన్ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోని తీసుకుపోవాలని సూచించారు. ప్రజా సమస్యలపై పార్టీ శ్రేణులు బాధ్యతతో స్పందిస్తూ పని చేస్తూ ప్రజలకు అండగా ఉండాలని వివరించారు.

## వరి కొయ్యలను తగలబెట్టవద్దు

**చౌటకూరు, జూన్ 3, ప్రభాతవార్త:**

రైతులు వరికోతలు పూర్తిచేసుకున్నాక వరికొయ్యలను భూమిలో తగలబెట్టుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ అధికారిణి ప్రవీణ మండల రైతులకు సూచించారు. వరికొయ్యలను కాల్చడంతో భూమిసారం తగ్గిపోతుందని, భూమిలోని సేంద్రియ పదార్థాలు నశించిపోతాయని, పంటలకు ఉపయోగపడే సూక్ష్మజీవులు, మిత్రక్రిములు చనిపోతాయని, భూమిలోని పోషకాలు తగ్గిపోవడంతో రానున్నకాలంలో పంట దిగుబడులు తగ్గుతాయన్నారు. వరికొయ్యలను కాల్చడం కాకుండా వాటిని భూమిలోకలిపి సేంద్రియ ఎరువుగా ఉపయోగించుకోవాలని, ఫలితంగా భూమిలో సారవంతంగా మారి పంట దిగుబడులు అధికంగా వస్తాయని ప్రవీణ వివరించారు.

## లింగంపల్లిలో చెత్తబుట్టల పంపిణీ

**చౌటకూరు, జూన్ 3, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని లింగంపల్లిలో గ్రామ సర్పంచ్ బేగరి రాజు ఆధ్వర్యంలో ఎంపిడిఓ శంకర్, ఎంపిఓ సువర్ణలు బుధవారం తడి,పొడి చెత్తసేకరణకు ప్రతి ఇంటికి రెండేసి చెత్తబుట్టల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ శంకర్, ఎంపిఓ సువర్ణలు మాట్లాడుతూ ఇళ్ల వద్దనే తడి, పొడిచెత్తను వేరువేరుగా రెండేసిబుట్టల్లో వేసుకుని చెత్తసేకరణకు వచ్చే వారికి అందచేయాలన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం పారబోయకుండా గ్రామాన్ని చెత్తరహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని వివరించారు. చెత్తబుట్టలను సమకూర్చేందుకు సర్పంచ్ బేగరి రాజు చొరవతీసుకోవడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శులామతి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, వార్డుసభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆర్థిక సహాయం

**న్యాల్‌కల్, జూన్ 3, ప్రభాతవార్త:**

మండలపరిధిలోని రేజింతల్‌గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో 10వతరగతిలో విద్యను పూర్తిచేసుకుని ఐఐఐటిలో సీట్లుపొందిన విద్యార్థులు పవిత్ర, భార్గవి, అక్షర, అబ్బు, ఉస్మాన్‌కు సర్పంచ్ ఉమారాణిఅరుణ్‌రెడ్డి, మహీంద్రా అండ్ మహీంద్రా కర్మాగారం మేనేజర్ సునీల్‌లు బుధవారం ఆర్థికసహాయంచేశారు. సర్పంచ్ ఉమారాణిఅరుణ్‌రెడ్డి రూ.5వేలు, మేనేజర్ సునీల్ రూ.2వేలచొప్పున విద్యార్థులకు అందచేసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురునాథ్, ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, జైసింగ్‌కృష్ణ, నరేందర్, ఎఎంసి చైర్మన్ రామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి గ్రామ సభల నిర్వహణ

**-మండల ప్రత్యేక అధికారిణి వసంతకుమారి**



గ్రామ సభలపై అధికారులకు సూచనలు చేస్తున్న మండల ప్రత్యేక అధికారిణి వసంతకుమారి

**చౌటకూరు, జూన్ 3, ప్రభాతవార్త:**

ప్రజాపాలన-ప్రగతిప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రత్యేక గ్రామసభలను నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారిణి, పశుసంవర్ధకశాఖ సంయుక్త సంచాలకులు వసంతకుమారి తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన చౌటకూరులోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రత్యేక అధికారిణి వసంతకుమారి మాట్లాడుతూ, 4వ తారీఖున చౌటకూరు, కోర్పోలు, బద్రిగూడెం, సరాఫ్‌పల్లి, 6న శివంపేట, వెండికోలు, లింగంపల్లి, వెంకటకిష్టాపూర్, 8న సుల్తాన్‌పూర్, పోసానిల్లి, బొమ్మారెడ్డిగూడెం, 10న చక్రియాల, తాడ్దానిపల్లి, గంగోజిపేట, ఉప్పరిగూడెం గ్రామపంచాయతీలలో గ్రామసభలను నిర్వహించాలని సూచించారు. పంటలసాగు విధానం, పంటల మార్పిడి, వాతావరణ పరిస్థితులు, పారిశుధ్యం, ఇంకుడుగుంతలు, వీధిదీపాలు, ముళ్ల చెట్ల తొలగింపు, రక్షిత తాగునీరు, జల సంరక్షణ, వనసంరక్షణ, వనమహోత్సవం, ఎస్ఐఆర్, మహిళా, శిశు రక్షణపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సమావేశంలో ఎంపిడిఓ కె.శంకర్, తహసీల్దార్ నామాల కిష్టయ్య, ఎంపిఓ సువర్ణ, ఏఈఓలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

**పుల్‌కల్ మండలంలో...**

మండలకేంద్రమైన పుల్‌కల్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి బాలరాజు ఆధ్వర్యంలో ప్రజాపాలన-ప్రగతిప్రణాళిక 99రోజుల కార్యక్రమంలోభాగంగా పంచాయతీ కార్యదర్శులు, ఆయాశాఖాధికారులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. మండలపరిధిలోని 19గ్రామపంచాయతీలలో 4రోజుల పాటు నిర్వహించే గ్రామసభలపై ప్రత్యేకాధికారి అధికారులకు దిశానిర్దేశంచేశారు. సమావేశంలో ఎంపిడిఓ ఆనందమేరీ, తహసీల్దార్ కృష్ణ, ఎంపిఓ వెంకటేశ్వర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సైక్లింగ్‌తో పర్యావరణ పరిరక్షణ: ఎమ్మెల్యే

**-అర్బన్ ఫారెస్ట్ పార్క్‌లో సైకిల్ నడిపిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**

**-శ్రీభవాని అమ్మవారి ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే**



సైక్లింగ్ చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, జూన్ 3, ప్రభాతవార్త:**

ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా అర్బన్ ఫారెస్ట్ పార్క్‌లో సైకిల్ నడిపి పార్క్ అభివృద్ధి పనులను నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పరిశీలించారు. నారాయణఖేడ్ నియోజకవర్గ పర్యావరణాన్ని కాపాడుకోవడానికి, శారీరకదృఢత్వాన్ని పెంపొందించుకోవడానికి ప్రతి ఒక్కరూ సైకిల్ ప్రయాణాన్ని అలవాటు చేసుకోవాలని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ సైకిల్ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ సమీపంలోని అర్బన్ ఫారెస్ట్ పార్క్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానికపిల్లలతో కలిసి ఉత్సాహంగా సైకిల్‌నడిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మారుతున్న జీవనశైలిలో ఆరోగ్యంపై శ్రద్ధపెట్టడం ఎంతో అవసరమని, కాలుష్యరహిత సమాజంకోసం, ఇంధనపొదుపుకోసం సైకిల్ వాడకాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే పిల్లలతో కలిసి సైకిల్‌తొక్కడం జరిగిందని తెలిపారు. భావి తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పార్కు పనుల పరిశీలన కోసం సైక్లింగ్ అనంతరం, అర్బన్ ఫారెస్ట్ పార్క్‌లో ప్రస్తుతం కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పార్కును సందర్శకులకు, ముఖ్యంగా పిల్లలకు, ఉదయపు నడకసాగించే వారికి ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటించాలని, నిర్దేశిత గడువులోగా పనులన్నింటినీ పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. కార్యక్రమంలో బి.రాజు, రుక్మిణిగోపాల్‌రెడ్డి, షారుఖాన్, మహేష్ చౌహాన్, సుబుర్, లక్ష్మన్ మున్సిపల్ కాన్సిలర్లు, ముంతాజ్, నాగేష్, కో-ఆప్షన్ సభ్యులు, పండరిరెడ్డి, రాంచందర్ మాజీ ఎంపిటిసిలు, గంగారెడ్డి సీనియర్‌నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, యువకులు, పెద్దసంఖ్యలో చిన్నపిల్లలు పాల్గొన్నారు.

**ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే...**

నారాయణఖేడ్ నియోజకవర్గం నారాయణఖేడ్ మండల పరిధిలోని పల్గు తండాలో వెలిసిన శ్రీ భవాని అమ్మవారి ఆలయ వార్షికోత్సవ వేడుకలు బుధవారం అత్యంతవైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయకమిటీ సభ్యులు, తండాప్రజలు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తండా సర్పంచ్ కిషన్‌నాయక్, పండరిరెడ్డి మాజీ ఎంపిటిసి స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయకమిటీ నిర్వాహకులు, కాంగ్రెస్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, పల్గుతండాపెద్దలు, ప్రజలు, వారితోపాటు పరిసర గ్రామాల భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ముమ్మరంగా బడిబాట కార్యక్రమం

**నిజాంపేట, జూన్ 3, ప్రభాతవార్త:**

నిజాంపేటమండలంలో బడిబాట కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతుంది. దామరచెరు సర్పంచ్ సంగమేశ్వర్, ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస రాథోడ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో నమోదు పెంచాలనే లక్ష్యంతో మే నెల 14నుండి జూన్ 11వరకు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో భాగంగా నిజాంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జి ఉపాధ్యాయులు శ్రీనివాస రాథోడ్ ఈరోజు కొత్తపల్లి, దామరచెరువు గ్రామాలను సందర్శించి ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తున్న విధానం ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వివరిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో వీరితో పాటు ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, నారాయణ, స్వతంత్రం, సత్యనారాయణ, రాజు, పూర్వవిద్యార్థులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## జెఈఈ ఫలితాల్లో సత్తాచాటిన గిరిజన విద్యార్థి

**సిర్గాపూర్, జూన్ 3, ప్రభాతవార్త:**

జెఈఈ అడ్వాన్స్ పరీక్షఫలితాల్లో మండలంలోని లక్ష్మణ్‌నాయక్‌తండాకు చెందిన విద్యార్థి వంశీ ఆల్ ఇండియా 1758 ర్యాంకు సాధించి సత్తాచాటాడు. పేదకుటుంబంలో పుట్టినా, క్రమశిక్షణతో విద్యను అందుకుంటే ఉన్నత చదువు చదువుకోవడం కష్టంకాదని విద్యార్థి వంశీ నిరూపించాడు. చదువులో ప్రతిభ చాటిన వంశీని తల్లిదండ్రులు శోభ, రాజు, తండావాసులు ప్రత్యేకంగా అభినందించారు.

## న్యాల్‌కల్ పిహెచ్‌సిలో ఎక్స్‌రే శిబిరం

**న్యాల్‌కల్, జూన్ 3, ప్రభాతవార్త:**

మండలకేంద్రమైన న్యాల్‌కల్‌లోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో బుధవారం ఎక్స్‌రే శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అమత్‌రాజ్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనానికి ముందస్తు ఏర్పాట్లు

**-ఉభచెరువులో పూడికతొలగింపు పనుల ప్రారంభం**



పూజ చేసి ప్రారంభిస్తున్న దృశ్యం

**సదాశివపేట, జూన్ 3, ప్రభాతవార్త:**

రాబోవు వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకొని ఉభచెరువులో గతంలో నిమజ్జనంచేసిన విగ్రహాలవల్ల ఏర్పడిన పూడికనుతొలగించే పనులను పురపాలకసంఘం ఆధ్వర్యంలో ప్రారంభించారు. అనగా 03/06/2026 నాడు రూ.4.50లక్షల వ్యయంతో టెండర్‌ప్రక్రియ చేపట్టి పనులను ప్రారంభించినట్లు కమిషనర్ తెలిపారు. చెరువు పరిశుభ్రతతో పాటు నిమజ్జన కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు ఈ పనులు ఉపయోగపడతాయని కమిషనర్ పేర్కొన్నారు.

## కర్ణాటకలో వీరశైవ లింగాయత్ వర్గానికి ప్రాముఖ్యత



సన్మానిస్తున్న దృశ్యం

**సదాశివపేట, జూన్ 3, ప్రభాతవార్త:**

కర్ణాటక రాష్ట్ర నూతన మంత్రివర్గ విస్తరణలో మూడవసారి క్యాబినెట్ హోదా అవకాశం దక్కించుకున్న ఆల్ ఇండియా వీరశైవ మహాసభ అధ్యక్షులు, బాల్కి శాసనసభ్యులు శివశ్రీ ఈశ్వర్ ఖండ్రే వీరశైవ లింగాయత్ సమాజం సంగారెడ్డి జిల్లా తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి అనిశెట్టి జయప్రకాశ్ మాట్లాడుతూ, ఈశ్వర్ ఖండ్రేకు ఈ గౌరవప్రదమైన అవకాశాన్ని కల్పించిన కర్ణాటక ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ వీరశైవ లింగాయత్ సమాజ రాష్ట్ర నాయకులు సిహెచ్ బస్వరాజ్, సులగంటి సిద్ధేశ్వర్, శివరాజ్‌పాటిల్, వీరశైవ లింగాయత్ సమాజం సదాశివపేట అధ్యక్షులు గందిగా రాజు, జిల్లా యువజన అధ్యక్షులు బుగ్గనగారి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన-ప్రగతిప్రణాళికలో భాగంగా వార్డుసభలు

**సదాశివపేట, జూన్ 3, ప్రభాతవార్త:**

ప్రజాపాలన-ప్రగతిప్రణాళికలో భాగంగా ఈ నెల 4,6,8,10 తేదీలలో సదాశివపేట మున్సిపాలిటీ పరిధిలో వార్డుసభలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఒకప్రకటనలో తెలిపారు. ఈ వార్డుసభల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడం, ప్రజలను పాలనలో భాగస్వామ్యులను చేయడం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, వార్డు అధికారులు, ఆర్‌పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొని ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కారందిశగా చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. కావున ఈ వార్డుసభల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం కల్పించి ప్రజలకు సమాచారం చేరవేయాలని మీడియా మిత్రులను కమిషనర్ కోరారు.

## బాగారెడ్డి వర్ధంతిసభలో ఎమ్మెల్యేలు




సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**జహీరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:**

మాజీ మంత్రి మాజీ ఎంపి స్వర్గీయ ఎం.బాగారెడ్డి కృషితోనే జహీరాబాద్ ప్రాంతం అన్నిరంగాలలో అభివృద్ధిచెందిందని జహీరాబాద్, నారాయణఖేడ్ ఎమ్మెల్యేలు కొనింటి మాణిక్యరావు, డాక్టర్ పి.సంజీవరెడ్డిలు అన్నారు. బుధవారం మాజీమంత్రి ఎం.బాగారెడ్డి 22వవర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఆయన నివాసగృహంలో ఏర్పాటుచేసిన వర్ధంతి సభలో వారు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాగారెడ్డి మంత్రిగా, పార్లమెంట్ సభ్యులుగా జహీరాబాద్ ప్రాంతంతో పాటు జిల్లాలోని అన్నినియోజకవర్గాల అభివృద్ధికి కృషిచేశారని కొనియాడారు. కార్యక్రమంలో బాగారెడ్డి తనయుడు మాజీ డిసిసిబి చైర్మన్ ఎంజైపాల్‌రెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సోదరుడు పి.చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జి.గుండప్ప, న్యాలకల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు తట్టు నారాయణ, సంజీవరెడ్డి వెంకటేశం, కౌన్సిలర్ ఎండి తంజీం, బిజెపి నాయకులు మాజీ జడ్పీటిసి విజయమోహన్‌రెడ్డి, గొల్ల భాస్కర్, అరుణ కాలనీ సొసైటీ జగన్, వివిధపార్టీల నాయకులు, అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పట్టణ కాంగ్రెస్ కమిటీ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**సదాశివపేట, జూన్ 3, ప్రభాతవార్త:**

పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య సమావేశంలో కాంగ్రెస్‌పార్టీ బలోపేతం, కొత్తకమిటీల ఏర్పాటు, కార్యకర్తల సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమానికి నూతనంగా నియమితులైన ఇంచార్జ్ తపాజి అనంతకిషన్ ముఖ్యఅతిథిగా హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం పట్టణ కాంగ్రెస్‌నాయకులు తపాజి అనంత కిషన్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అంజమ్మ సత్యనారాయణ, సిడిసి చైర్మన్ రామ్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుకచిరంజీవి, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ శ్రీహరి, బ్లాక్ ప్రెసిడెంట్ సిద్దన్న, పట్టణాధ్యక్షుడు నాగరాజుగౌడ్, మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్ కంది కృష్ణ, మాజీ వైస్‌చైర్మన్ పిల్లోడు విశ్వనాథం, కౌన్సిలర్ శంకర్‌గౌడ్, అరుణ్, నర్సింలు, మాజీ బిసి రాష్ట్రడైరెక్టర్ పట్నం సుభాష్, మైనార్టీ నాయకులు వసీం చోటు, మాజీకౌన్సిలర్, కాంగ్రెస్‌నాయకులు, డైరెక్టర్లు, కోఆప్షన్ సభ్యులు, మహిళానాయకురాళ్లు, వివిధ అనుబంధ సంస్థల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలి

**-ప్రత్యేక అధికారి చలపతిరావు**



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**మొగుడంపల్లి, జూన్ 3, ప్రభాతవార్త:**

మండలంలో ఓటర్లజాబితా సవరణల కోసం కేంద్ర ఎన్నికలసంఘం చేపట్టిన ప్రత్యేకసమగ్రసవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించాలని మండలప్రత్యేకాధికారి చలపతిరావు సూచించారు. బుధవారం ఎంపిడివో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాపాలన-ప్రగతిప్రణాళికలో భాగంగా ఈనెల 4,6,8,10 తేదీల్లో గ్రామాలు, వార్డుల్లో గ్రామసభలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ పాలన, అభివృద్ధి, ప్రజల భాగస్వామ్యం, పంటలమార్పిడి, లాభదాయక సాగు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామసభల్లో మహిళా స్వయంసహాయకసంఘాల సభ్యులు అధికసంఖ్యలో పాల్గొనేలా చర్యలుతీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, డిప్యూటీతహసీల్దార్ జుబేర్, వ్యవసాయాధికారి నవీన్‌కుమార్, ఎంపిఓ యాదగిరి, సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఆర్ఐ రామారావు, పంచాయతీ కార్యదర్శులు, జిపిఓలు తదితరులు పాల్గొన్నారు.